నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం 29 జనవరి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల


జగన్‌ను ఓడించేందుకు
# జనం 'సిద్ధం'

- త్వరలో జగన్ అరాచక పాలనకు స్వస్తి
- వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలు
- మరోసారి ప్రజలను మోసగించేందుకు వైసిపి సిద్ధం
- కురుక్షేత్ర యుద్ధంలో టిడిపిదే విజయం
- తెలివైన రాజకీయ వ్యాపారి సీఎం జగన్‌రెడ్డి
- ఐటీ ఉద్యోగులు ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు కృషి చేయాలి
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి




పర్చూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో వైసిపి అరాచక ప్రభుత్వ పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వైసిపి నాయకులంతా అందుకు సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లపాటు జగన్ అరాచకాలు దౌర్జన్యాలు దోపిడీ ధ్వంసమైన పాలనతో విసిగి వేసారిన ప్రజలు జగన్ ఓడించేందుకు సిద్ధమయ్యారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని, ఇక మిగిలింది 74 రోజులు మాత్రమే అని సిద్ధం పేరుతో యాత్రలు కాదని ఇంటికి వెళ్లేందుకు సిద్ధం కావాలన్నారు. వైఎస్ఆర్‌సీపీ దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైందన్నారు. జగన్ 4.9 ఏళ్లుగా ప్రజల్లోకి అడుగు పెట్టలేదని,

మిగతా 3లో

రాజకీయంగా ఎదుర్కోలేక
# ఎమ్మెల్యే 'ఏలూరి'పై కుట్ర

- జగన్‌పై ప్రజల్లో సన్నగిల్లుతోన్న విశ్వాసం
- బలమైన నేత ఏలూరిపై దుష్ప్రచారం
- అభ్యర్థుల్లేక గెలవలేమనే భావనలో వైసిపి
- అధికారం అండతో సంస్థలపై దాడులు
- జగన్ ప్రభుత్వం పుట్టుకే విధ్వంసం
- పర్చూరులో సాంబన్న విజయం ఖాయం
- ఆయన గెలుపును ఎవరూ ఆపలేరు
- దొంగ ఓట్లతో అక్రమాలకు వైసిపి
- అర్హుల ఓట్ల తొలగింపు కుట్రలను తిప్పి కొట్టిన ఎమ్మెల్యే ఏలూరి
- నోవా అగ్రి గ్రూప్స్‌పై బురదల్లే కుట్ర

అధికార దుర్వినియోగానికి జగన్‌రెడ్డి

- కొండేపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



కొండపి, మేజర్‌న్యూస్: బలమైన నేతగా ఉన్న తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావుని రాజకీయంగా ఎదుర్కోలేక ఆయనపై బురద చల్లేందుకు వైసిపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని కొండేపి శాసన సభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆరోపించారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన పర్చూరు నియోజకవర్గంలో గెలవలేమనే భయంతో ఏదో ఒక రకంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రతిష్టను దిగజార్చాలని కుట్రతో దిగజారుడు రాజకీయానికి ప్రభుత్వ పెద్దలు తెరలేపారని మండిపడ్డారు. రాజకీయంగా ఏలూరిని ఎదుర్కొనే అభ్యర్థి దొరక్కపోవడం, ఏలూరిపై నిలబడే దమ్ము ధైర్యం ఉన్న నాయకుడు లేకపోవడం వైసీపీకి శాపంగా మారిందన్నారు. దీంతో తాడేపల్లి పెద్దలు ఏలూరిని ఇబ్బందులకు

మిగతా 3లో

# మమ్మల్ని తిట్టలేదు కాబట్టి.. నీకు సీటు కట్

నెల్లూరు రా.. కదలిరాలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని పరోక్షంగా ఉదహరించిన చంద్రబాబు

టిడిపి అధికారంలోకి రాగానే రాళ్లపాడు కాలువ పనులు పూర్తి



సూర్యప్రతినిధి, ఒంగోలు

నన్ను.. పవన్‌కళ్యాణ్‌ను తిట్టలేదు. నీకు సీటు కట్ ఇప్పుడు సీటే ఇవ్వడం లేదంటూ కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పరిస్థితిని నెల్లూరు రూరల్‌లో జరిగిన రా..కదలిరా కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మరోసారి పరోక్షంగా ఉదహరించారు. ఈనెల 5న కనిగిరిలో జరిగిన సభలోను ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి కొందరు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ను తిట్టమని సూచించినా నిరాకరించిన వైనాన్ని అభినందనలు తెలిపిన చంద్రబాబు మరోసారి ఆయన అంశాన్ని ఉదహరించడం చర్చనీయాంశంగా మారింది. నెల్లూరు సభలో చంద్రబాబు నాయుడు నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని వైకాపా ఎమ్మెల్యేల అక్రమాలపై మాట్లాడుతూ కందుకూరులో నన్ను.. పవన్ కళ్యాణ్‌ను తిట్టలేదు. నీకు సీటు కట్టు ఇప్పుడు సీటే ఇవ్వడం లేదంటూ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని పరోక్షంగా ప్రస్తావనకు తెచ్చారు. అంటే ఎమ్మెల్యేకు ఉండాల్సిన గుణగణాలు పేదవాళ్లకు సేవ చేయడం కాదు బూతులు తిడితే అలాంటి బూతుల రత్నకు ఎమ్మెల్యే, బూతుల సామ్రాట్‌కు ఎంపి, ఇంకా ఎక్కువ తిడితే అతన్ని నటసామ్రాట్ కింద పెట్టి అతనికి మంత్రి ఇస్తారు ఇది న్యాయమా.. తమ్ముళ్లు అని అడిగారు. ఇలాంటి వాళ్ల మనకు ఉండేది అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి రాగానే కందుకూరులో రాళ్లపాడు ప్రాజెక్టు కాలువల పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు.

# జగన్‌ను ఇంటికి సాగనంపుదాం

జె.పంగులూరు, మేజర్‌న్యూస్ : సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జె.పంగులూరు మండలం రేణింగవరం మాజీ ఎంపీటీసీ సభ్యుడు బోరెడ్డి ఓబుల్ రెడ్డి, ఆయన అనుచరులు టిడిపిలోకి చేరారు. కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ

మిగతా 3లో



- వైసీపీ పాలనపై తీవ్ర అసంతృప్తిలో ప్రజలు
- చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- సమిష్టి కృషితో టిడిపిని గెలిపించుకుందాం
- ప్రజల సమస్యలపై నిత్యం పోరాడాలి
- రేణింగవరం మాజీ ఎంపిటిసీ అనుచరులతో టిడిపి తీర్థం
- పార్టీ కండువా కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్





3 లో...

# ఉదయం ఇలా.. సాయంత్రం అలా..

పార్టీ మారుతున్న వైసీపీ శ్రేణులపై నేతలు కన్నెర్ర

పార్టీ వీడొద్దంటూ బెదిరింపు రాజకీయాలు - ఉదయం తెదేపాలోకి బలరాంకాలనీవాసులు

వారిపై వైసిపి వత్తిడి, బెదిరింపులు - సాయంత్రం బాలినేని సమక్షంలో వైసీపీలో చేరిక

వైకాపా బెదిరింపు రాజకీయాలపై నగర ప్రజలు భయాందోళన

## భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాం: డాక్టర్ బి శరత్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల శాఖ సర్వ సభ్య సమావేశం లో గుండె సంబధిత వ్యాధితో బాధపడుతున్న రాజోలి శ్రీనివాసరావు కి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల కోశాధికారి , ఎన్టీఆర్ క్లబ్ మెంబర్ వంకాయలపాటి హరిబాబు వ్యక్తిగతంగా 5,000 రూపాయలు అందచేశారు . ఈ కార్యక్రమంలో మానవత బాపట్ల అద్యక్షులు డాక్టర్ బి.శరత్ బోస్, కార్యదర్శి పి సి సాయిబాబు,లీగల్ అడ్వైసర్ తోట రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ బోస్ మాట్లాడుతూ భవిష్యత్ లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల ఆధ్వర్యం లో సేవా కార్యక్రమా లు, పర్యావరణ పరిరక్షణ , మెడికల్ క్యాంప్ లు,అవ యవ దానం చేసే విధంగా ప్రోత్సహించే కార్యక్రమాలతో పాటు ఆనేక కార్యక్రమాలు చేయనున్నామని తెలియచేశారు.

## ఆట్ల వారి వివాహ వేడుకలో గాదె మధుసూదన్ రెడ్డి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల కమ్మ కళ్యాణ మండపంలో జరిగిన ఆట్ల శ్రీనివాస్ రెడ్డి, పద్మజా రెడ్డిల కుమారుడు చిరంజీవి శశి మరియు చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సంజుల వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వైస్సార్సీపీ బాపట్ల నియోజకవర్గం నాయకులు గాదె మధుసూదన రెడ్డి, ఈ కార్యక్రమంలో అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, పఠాన్ అజీమ్ ఖాన్, గోవతోటి విజయ్, భోగిరెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శివానందం సంస్మరణ లో పాల్గొన్న మాజీ మంత్రులు



అమృతలూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: అమృతలూరు మండలంకూచిపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శృంగారపు శివానం దం(73) సంస్మరణ సభ,ఆయన స్వగృహం లో ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొని శివానందం చిత్రపటానికిఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్,నక్కా ఆనంద బాబు మండల పరిధిలోనే పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త మృతికి నివాళి



కొల్లూరు, మేజర్‌న్యూస్:కొల్లూరుమండలం జువ్వలపాలెం గ్రామంలో నాదెండ్ల నరేంద్ర తండ్రి సూర్యనారాయణ మృతి విషయం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున,మరియు దేవినేని మల్లికార్జున రావు మరియు వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికుటి అశోక్ బాబులు పార్థివదేహానికి నివాళులర్పించారు అనంతరం ఆయన కున్న పార్టీ పట్ల విధేయతను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సూర్యదేవుర రామకృష్ణ వైస్ ఎంపీపీ మూరల రాంబాబు మాతంగి రత్న కుమార్, ఎస్ వెంకటేశ్వరరావు, భూపతి కిశోర్, పరిసా రంగారావు తదితరలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రక్కన టౌన్ హాల్ నందు వేగేశన ఫౌండేషన్, బాపట్ల శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని, గుంటూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ను వేగేశన ఫౌండేషన్ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ తెదేపా ఇంచార్జ వేగేశన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉచిత కంటి వైద్యశిబిరం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా మీకు సేవ చేయడం నా అదృష్టం గా భావిస్తున్నాను.శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని వారి సహకారం తో మా వేగేశన ఫౌండేషన్ ద్వారా సుమారు 700 మంది రోగులు రాగ వారిలో 364మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ లకు ఎంపికైయ్యా రన్నారు. వారి అందరికి కంటి ఆపరేషన్ లు చేయించి అవసరమైన వారికీ కళ్ళజోళ్లు ఉచితంగా పంపిణీ చేయటం జరుతుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్టానికి ప్రత్యేక హెూదా సాధ్యం



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్టానికి ప్రత్యేక హెూదా,విభజన హామీలు రావాలంటే కాంగ్రెస్ పార్టీని కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి తీసుకొనిరావలసిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వేమూరు మండలం జంపనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్ట చర్యల్లో భాగంగా బాపట్ల పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో పర్యటించడం జరిగిందన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ పగ్గా లు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం చేకూరిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ వీడిన శ్రేణులు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలియజే శారు.ప్రజా వ్యతిరేక పాలన అందిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు కాంగ్రెస్ పార్టీ ద్వారా పోరాటం చేస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పునర్నిర్మాణం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలు విశ్వసిస్తున్నారని అదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకునేలా పనిచేస్తున్నట్టు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర మాజీ మంత్రి సీనియర్ పార్టీ నాయకులు జెడి శీలం ఆశీస్సులతో వేమూరు నియోజకవ ర్గం నుంచి తాను కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగుతానని,ఈ సందర్భంగా తెలియజే శారు.ఆయన వెంట మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్,జానిభాషా, తదితరులున్నారు.

## సెంటినరీ బాపిస్ట్ సీయోను దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జిబిసి రోడ్ శృంగారపురం నందుసి బి జెడ్ చర్చి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించినారు.2024-2025 సంవత్సరం నకు నూతన కమిటీ: సెక్రెటరీ : జె. క్రిష్టఫర్, జాయింట్ సెక్రెటరీ : జి. ఎలీషా రావు, ట్రెజరర్ :ఏ. ప్రసన్న కుమార్, మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. స్త్రీల సమాజ నూతన కమిటీ: సెక్రటరీ శ్రీమతి డి. సుకన్య దేవి, జాయింట్ సెక్రెటరీ : శ్రీమతి టి. కమల లత, ట్రెజరర్ : సిహెచ్. జాస్మిన్,నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ వారిచే సంఘ కాపరి రేవ్ ఎం.పవిత్ర కుమార్ చే ప్రమాణం చేయించి ఆశీర్వదించారు. సంఘ అభివృద్ధి పదంలో ఎన్నికాబడిన కమిటీ పని చేస్తామని తెలియజేశారు.

## ఓ పి ఎస్ అమలు చేసే వారికే మా మద్దతు: యుటిఎఫ్



బాపట్ల, మేజర్‌న్యూస్: సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుచు ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాపట్ల జిల్లా నుండి వివిధ మండలాల కు చెందిన యుటిఎఫ్ కార్యకర్తలు సుమారు 200 మంది బస్సులలో రాజమహేంద్రవరం చేరుకొని కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జరిగిన సభలో హాజరు కావడం జరిగింది ఈ యొక్క సభా కార్యక్రమంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసిన పార్టీలకు మాత్రమే ఉపాధ్యాయ ఉద్యోగ వర్గం ఓటు వేస్తుందని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తెలియజేశారు కార్యక్రమానికి రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ రావు, ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ, బాపట్ల జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి అడగల్ శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి మద్దాల సురేష్ షేక్ జానీ భాష రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 7000 మంది ఉపాధ్యాయులు ఈ సభలో పాల్గొన్నారు.

## పిల్లల ఉచిత వైద్య శిబిరం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెనాలి పట్టణం లోని ప్రముఖ పిల్లల వైద్య శాల,న్యూ లైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం పిల్లల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకటలలితామల్లేశ్వర రావు అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన పిల్లల ఉచిత వైద్య శిబిరంలో వెల్లటూరు నుండే కాక పరిసర ప్రాంత గ్రామాల్లోని 96 మంది పిల్లలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ వైద్య శిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కుప్పా రాధిక రాజశేఖర్,డాక్టర్ కె.టి.ఎస్ శ్రీనివాసరావు,డాక్టర్ గారపాటి అఖిల్ లు వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలను న్యూ లైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కుప్పా రాజశేఖర్ పర్యవేక్షించారు. హాస్పటల్ సిబ్బంది,గ్రామస్తులు వాక దిలీప్, సాంబశివరావు,క్రాప రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరైతులపై కక్ష కట్టిన దేవాదాయ మంత్రి

- తాత సాయిబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల యకరాలను సంబంధిత భూహక్కుదారులకు సర్వాధికారాలు ఇస్తే, దానికి వ్యతిరేకంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ధార్మిక భూములు రైతులకు చెల్లవని రెవెన్యూ అధికారులను, దేవాదాయ శాఖ కమిషనర్ ను సమావేశపరచి పేద రైతులకు దక్కనివ్వకూడదని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని జనతాదల్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు ఆరోపించారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దానం ఇచ్చే వాళ్లని,పుచ్చుకున్న వాళ్లని, కొనుగోలు చేసిన వాళ్ళని కచ్చితంగా శిక్షించాలనే ఉద్దేశ్యం ఉందనే అభిప్రాయాన్ని సాయిబాబు వ్యక్తం జేశారు. మానవత్వంలో న్యాయం,ధర్మం,సత్యం,కొన్ని వేల సంవత్సరాల నుండి కాపాడుకుంటూ వస్తుంటే రాష్టమంత్రి తుడిచి పెట్టేయాలని అనుకుంటున్నారని సాయిబాబా పేర్కొన్నారు.అధికారంలో ఉన్న మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు వారికి వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించి పేదలకు దక్కే పొలాలను దక్కనివ్వకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయా లనే విధంగా వ్యవహరిస్తున్నారని సాయిబాబా ఆరోపించారు.

## జయహెూ బీసీ ర్యాలీ



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న జయహెూ బిసి కార్యక్రమం ఆదివారం వేమూరులో నిర్వహించారు.వేమూరు నియోజకవర్గంలో రెండు రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని శనివారం భట్టిప్రోలులో జయహెూ బీసీ సదస్సు నిర్వహించిన అనంతరం ర్యాలీ ప్రారంభించగా నియోజకవర్గంలోని గ్రామాల్లో తిరుగుతూ సాయంత్రానికి వేమూరుకు చేరింది.తిరిగి వేమూరులో ఎన్టీఆర్ పుర వేదిక వద్ద నుండి ఆదివారం ఉదయం ప్రారంభమైన ర్యాలీ జంపని, పోతుమర్రు, మూల్పూరు,కూచిపూడి మీదుగా చుండూరు మండలంలో పర్యటించి అమృతలూరులో ముగుస్తుందని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు తెలియజేశారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు కనగాల మధుసూదన్ ప్రసాద్,దండే సుబ్బా రావు,వాకా శేషుబాబు,షేక్ హనీఫ్, రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌ను ఓడించేందుకు జనం 'సిద్ధం'

**మొదటి పేజీ తరువాయి** ఎన్నికలు వస్తున్నందున నేడు 'సిద్ధం'తో బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యాడన్నారు. అవినీతి సొమ్ముతో ఎక్కడికక్కడ బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నాడన్నారు. గత ఐదేళ్లలో ప్రతిపక్షాలు బ్యానర్ కట్టాలనుకున్నా, హోర్డింగ్ పెట్టాలనుకున్నా వైఎస్ఆర్‌సి ప్రభుత్వం అడ్డుకుందని గుర్తు చేశారు. గత నాలుగునరేళ్లగా ఇలాంటి దౌర్జన్యాలు ఎన్నో చేస్తూ ప్రతిపక్షాలను అణచివేసి నేడు ఎన్నికలకు సిద్ధమవుతున్నాడన్నారు. ఒకవైపు ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు చెబుతుంటే, మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.జగన్ అహంకారానికి, వైఎస్సార్సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ జెండా కనుమరుగవ నుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేసిన పార్టీ వైకాపా..ఇలాంటి పార్టీ ప్రజలకు అవసరం లేదన్నారు. యుద్ధం మొదలైంది, అందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధమైందన్నారు. ఈ కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ-జనసేనలు గెలుస్తాయన్నారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి కనీసం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని,టీడీపీ అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవన్నారు.

ప్రజలకు రూ.10 ఇచ్చి వారి నుంచి జగన్ రూ.100 దోచుకుంటున్నాడన్నారు. కొత్త పన్నులు వేసి, ధరలు పెంచి ప్రజల రక్తాన్ని జలగలా పీల్చేస్తున్నాడు ఈ సైకో జగన్ అన్నారు. టీడీపీ హయాంలో లేని ఈ అప్పులు, కష్టాలు ఇప్పుడెందుకు వచ్చాయో ప్రజలు ఆలోచించాలన్నారు. ఒకప్పుడు రూ.200 ఉన్న విద్యుత్ బిల్లులు ఇప్పుడు 5 రెట్లు పెరిగి రూ.1000కి చేరాయన్నారు. మద్యం, నిత్యావసర వస్తువుల ధరలు, ఆర్టీసీ బస్సుల ఛార్జీలను పెంచుతూ ప్రజలను దోచుకుంటోంది ఈ వైకాపా ప్రభుత్వం అన్నారు.టీడీపీ హయంలో అందరికీ ఉచితంగా దొరికే ఇసుక, ఇప్పుడు సామాన్యులకు అందనంత ధరకు చేరిందన్నారు. వైకాపా అసమర్థ, విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయిందన్నారు. వై ఎన్ ఆర్‌సీ పీ నుంచి రాష్ట్రాన్ని కాపాడే బాధ్యతను యువతదన్నారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను ప్రతి గడపకూ వివరించాలన్నారు. వైకాపా అసమర్థ పాలన వల్ల అప్పులు పెరిగి, వాటికి వడ్డీలు భారీగా పెరిగి ఆ భారం ప్రజలపై పడుతోందన్నారు. జగన్ రెడ్డి ఒక తెలివైన రాజకీయ వ్యాపారి అని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌కు నేరుగా డబ్బు చేరుతున్నందునే రాష్ట్రంలోని మద్యం దుకాణాల్లో ఆన్‌లైన్ చెల్లింపులు లేవన్నారు.వైకాపా నాసిరకం మద్యం కారణంగా 35 లక్షల మందికి పైగా ప్రజలు ఆసుపత్రుల పాలవ్వగా, దాదాపు 30 వేల మంది మరణించారన్నారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి, 25 ఏళ్ల పాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.36 వేల కోట్లు అప్పు తీసుకున్నాడని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఈ వైకాపా ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలిపేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకత ఆంధ్ర రాష్ట్రానికి అవసరమని ఎన్నారైలు ఐటి ఉద్యోగులు ప్రజలు యువత ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల యుద్ధానికి టిడిపి సిద్ధం

### ఎన్నికల తర్వాత వైకాపా జండా కనుమరుగు

### బిసి ద్రోహి జగన్ రెడ్డి

### జయహో బిసి సదస్సులో నూకసాని, నారపుశెట్టి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రాజకీయ యుద్ధం మొదలు అయ్యిందని అందుకే టిడిపి సిద్ధం అయ్యింది అని ఈ కురుక్షేత్ర యుద్ధంలో టిడిపి, జనసేనలు గెలుస్తాయని జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. దర్శి టిడిపి కార్యాలయం లో ఆదివారం టిడిపి జై హో బిసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ బి. సి ద్రోహి జగన్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల తర్వాత వైకాపా జండా పూర్తిగా కనుమరగడం ఖాయం అన్నారు. జగన్ రెడ్డి అహంకారనికి వైకాపా అరాచక పాలన కు స్వస్తి పలికెందుకు ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, యువత సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ రెడ్డి బిసిల ద్రోహి అని అన్నారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ జగన్ రెడ్డి బిసిల ఓట్లు వేయించుకొని గెలిచి మోసం చేసారని అన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసిన పార్టీ వైకాపా అని ఇలాంటి పార్టీ, నాయకులు ప్రజలకు అవసరం లేదన్నారు. సి. యం. 4ఏళ్ళ 9నెలలు కాలంలో ప్రజలు లోకి అడుగు పెట్ట లేదన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు జగన్ రెడ్డి ప్రజలు లోకి వస్తున్నాడని ప్రజలు అతను చెప్పే అబ్ధాలు నమ్మవద్దు అన్నారు. వైకాపా ప్రభుత్వం నికి కౌంట్ డౌన్ మొదలు అయ్యిందని 74రోజులు మాత్రమే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గం బిసి అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గడ్డం బాలయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి బెల్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తలారి కోటయ్య, కౌన్సిలర్‌లు నక్క రంగ, దత్తు, వలి బాబు, రామగిరి, తెలుగు యువత ఉపాధ్యక్షులు కల్లూరి సుబ్బు, బిసి నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌ను ఇంటికి సాగనంపుదాం



**మొదటి పేజీ తరువాయి** తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తీసుకు వచ్చేలా అందరూ కృషి చేద్దామన్నారు. కష్టపడి పని చేసేవారికి ఖచ్చితంగా పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలపక్షాన నిత్యం పోరాటం చేయాలని సూచించారు. రాష్ట్రం బాగుపడాలనే తలంపుతో తెలుగుదేశం పార్టీలోకి ఈ వరుస వలసలు, అరాచక వైసిపి దుర్మార్గపు పాలన నుండి బయట పడాలనే ఆలోచనతో టిడిపిలోకి ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. తెదేపా హయాంలో పల్లెలు అభివృద్ధి బాటలో పయనించా యని నేడు పన్నుల బాదుడుతో కనీసం రోడ్ల గుంతలకు తట్టెడు మట్టిపోయలేని దుర్భరమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఓటియస్ పేరుతో పేదల ఇళ్ళపై భారం మోపారన్నారు. పాత విధానంలో భవనానికి మాత్రమే పన్ను చేస్తుండగా ప్రస్తుత విధానంలో ఆ భవనానికి అది ఉన్న స్థలానికి లెక్కిస్తూ పన్నులు మోపుతున్నారన్నారు. బడ్జెట్లో పట్టణ అభివృద్ధికి నిధులు కోత పెట్టింది వైసీపీ ప్రభుత్వం, సిమెంట్ డీజిల్ పెట్రోల్ ధరలు పెంచింది, సరాసరి ఒక్కొక్క కుటుంబంపై నాలుగున్నరేళ్ళలో 2 లక్షల రూపాయల, ధరల, పన్నుల భారం మోపారు. ఇచ్చింది గోరంత గా దోపిడీ కొండంతగా ఉందన్నారు. అన్న క్యాంటీన్‌లను రద్దు చేశారు. నిరుద్యోగ భృతి రద్దు చేశారు,ఇస్తానన్న 3వేల పింఛన్ 5సంవత్సరాలకు అమలులోకి తెచ్చి అవ్వ తాతలకు తీరని ద్రోహం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వంలో కేవలం కుటుంబ యజమానికి మాత్రమే బీమా కల్పించి కుటుంబ సభ్యులకు భీమా లేకుండా చేసారన్నారు. పన్నులు కట్టాలంటే ఇల్లు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది ప్రభుత్వం ఇంతటితో ఆగలేదు ఎప్పుడూ లేని విధంగా చెత్త పై పన్ను విధించడానికి చట్టం మార్చేశారు. తేదేపా హయాంలో శింగరకొండ వద్ద కోట్ల రూపాయలతో ప్రతిష్టాత్మకంగా చేపట్టబడిన జీ ప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణాన్ని 90 శాతం పూర్తి చేస్తే అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిందని, పేదవాడి సొంత ఇంటి కలను తుంగలో తొక్కారన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడిగిన వారిపై, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ సైకో ఆనందాన్ని పొందుతున్నాడని త్వరలోనే వైకాపా విముక్తి ఆంధ్రప్రదేశ్ ను చూడబోతున్నామన్నారు. నవరత్నాల పేరుతో అభివృద్ధి అనేది లేకుండా చేసి, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని విమర్శించారు. సామాన్యుడు ఈరోజు ఏది కొనే పరిస్థితి గాని, తినే పరిస్థితి గాని లేదు చేద్దామంటే పనికూడా లేకుండా అన్ని రంగాలను, వ్యవస్థలను బ్రష్టు పట్టించాడని తెలిపారు. లీటర్ పెట్రోల్ ధర 110 రూపాయలు పలుకుతోందని నాడు ప్రతిపక్షంలో ఉండి బాదుడే బాదుడు అన్న జగన్ రెడ్డి అన్ని వర్గాలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. కరెంటు చార్జీల మోత,ఇంటి పన్ను పెంపు, నీటి పన్ను పెంపులు సామాన్య మానవుడి నడ్డి విరుస్తున్నా రని దుయ్యబట్టారు, త్వరలోనే జనసేన తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రానుందని ప్రజాపాలన అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఉదయం ఇలా...సాయంత్రం అలా...

ఒంగోలు, మేజర్‌న్యూస్ :వైసిపీ బరితెగించింది. జగన్ పాలనలపై స్థానిక నేతలపై విరక్తి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపీని వీడుతున్నారు. దీంతో టిడిపిలోకి వలసల పరంపరం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఒంగోలులో కూడా వలసలు ఊపందుకున్నారు. బాలినేనిపై అసంతృప్తిగా ఉన్న పార్టీ క్యాడర్ పార్టీ మారుతున్నారు. అలాంటి వారిపై టిడిపి నేతలు కన్నెర్ర చేస్తున్నారు. పార్టీ మారొద్దంటూ వారిపై వత్తిడి పెంచి బెదిరిస్తున్నారు. వారి స్వేచ్ఛను కూడా వైసిపీ గూండాలు హరిస్తున్నారు. ఇలాంటి ఘటన ఆదివారం ఒంగోలులో జరిగింది. నగరంలోని 3వ డివిజన్ బలరాం కాలనీకి చెందిన వైసిపీ నాయకులు, కార్యకర్తలు ఉదయం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వైసిపీని వీడిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా దామచర్ల ఆహ్వానం పలికారు. అదే సాయంత్రం మళ్లీ వైసిపీలోకి వెళ్లారు. బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. ఉదయం టిడిపిలోకి, సాయంత్రం వైసిపీలోకి వెళ్లారు. వైసిపీ నేతలు వారిని బెదిరించి మళ్లీ వైసిపీలోకి తీసుకొచ్చారని ఇరు పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు.

**ఉదయం ఇలా.....**ఆదివారం ఉదయం 3వ డివిజన్ బలరాం కాలనీకి చెందిన వైసిపీ నాయకులు షైక్ మస్తాన్ వారి అనుచరులు టిడిపిలోకి చేరారు. వైసిపీని వీడి మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలోకి చేరారు. టిడిపి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు చెప్పారు. సమన్వయంలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని దామచర్ల సూచించారు. ఈ కార్యక్రమం డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

**సాయంత్రం ఇలా....** ఆదివారం సాయంత్రం ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు జలీల్ ఆధ్వర్యంలో వైసిపీ పార్టీలోకి షేక్ మస్తానీ, వారి కుటుంబ సభ్యులు వైసిపీలోకి చేరారు. 3వ డివిజన్ (బలరాం కాలని)కు చెందిన షైక్ మస్తానీ, వారి కుటుంబ సభ్యులు, అనుచరులకు పార్టీ కండువా కప్పి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని పార్టీలోకి ఆహ్వానం పలికారు. పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గండు మధు, షేక్ జాఫర్, హబిబ్, సుల్తాన్, అమర్, శ్రీనివాసరెడ్డి, రబ్బానీ, నాయక్, కందుకూరు రఫీ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక ఎమ్మెల్యే 'ఏలూరి'పై కుట్ర

**మొదటి పేజీ తరువాయి** గురి చేయాలనే లక్ష్యంతో అధికార దర్పాన్ని వినియోగించి కుట్రలకు తరలిపారని మండిపడ్డారు. 15 ఏళ్ల క్రితం ఎమ్మెల్యే ఏలూరి నోవా అగ్రి గ్రూప్ సంస్థను స్థాపించారని, రాజకీయ రంగ ప్రవేశం చేసిన తర్వాత ఆ సంస్థ నుంచి బయటికి వచ్చారని తెలిపారు. పబ్లిక్ లిమిటెడ్ సంస్థగా పలువురు డైరెక్టర్ల ఆధీనంలో నోవా నడుస్తుందన్నారు. ఆ కంపెనీలో లోటుపాట్లు ఉంటే గత నాలుగున్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. అక్రమ మార్గంలో గెలవాలని తలంపుతో ప్రతిపక్ష పార్టీల ఓట్లు తొలగిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఏలూరి పోరాటం సాగించారని ఆ కక్షతోనే కుట్రలు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పుట్టకే విధ్వంసంతో ప్రారంభమైందని అలాంటి ప్రభుత్వం నీతి నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరిపై ఇలాంటి ప్రచారం చేయడం తగదన్నారు. నోవా గ్రూప్ సంస్థ ఐపీఓ (తొలి పబ్లిక్ ఆఫర్)లో అడుగుపెట్టిందనే కక్షతో అధికారం అడ్డం పెట్టుకొని దాడుల పేరుతో ప్రతిష్టను దిగజార్చాలని చూస్తున్నారన్నారు.ఎన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే ఏలూరి టిడిపి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని పేర్కొన్నారు. జగన్ రెడ్డి కుట్రలు ప్రజలందరికీ తెలుసునని ఎమ్మెల్యే ఏలూరి అంటే ప్రజల్లో ఒక విశ్వాసం ఉందన్నారు. సీఎం కార్యాలయం తాడేపల్లి నుంచి ఎమ్మెల్యే ఏలూరిపై కుట్రలకు డైరెక్షన్ చేస్తున్నారని అవి పర్చూరులో సాగన్నారు. గతంలో సైతం హెరిటేజ్ సంస్థలపై బురద చల్లిన ప్రభుత్వ పెద్దలు తాజాగా ఎమ్మెల్యే ఏలూరి స్థాపించిన సంస్థలపై బురద చల్లుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయంగా ఎదుర్కోలేక అనేకమంది పై ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టారని దీనికి వైసిపి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఎప్పటికైనా వైసీపీ పెద్దలు ఎమ్మెల్యే ఏలూరిపై చీప్ పాలిటిక్స్ మానుకొని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాలన్నారు.రానున్న ఎన్నికల్లో పర్చూరు నుంచి వైసిపి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పర్చూరు ప్రజల్లో ఎమ్మెల్యే ఏలూరిపై ఉన్న నమ్మకం ప్రేమ ఆప్యాయతలు చెరిపేందుకు చేస్తున్న కుట్రలు ఎన్నికల్లో పటాపంచలవుతాయన్నారు.

## నన్ను గుర్తించు జగనన్నా: పెద్దిపోగు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పార్టీ కోసం కష్ట పడ్డా, ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయాను, నన్ను పార్టీ గుర్తించడం లేదు, ఒక్క సారి మిమ్మల్నీ కలిసి నా బాధలు చెప్పుకునేం దుకు అవకాశం ఇవ్వు జగనన్నా అంటూ ఏపి కార్మిక శాఖ సంక్షేమ బోర్డు సభ్యుడు పెద్దిపోగు కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మొదటి నుండి పార్టీకోసం కష్టపడ్డ విధానాన్ని వివరించారు. మాదిగ జాతి ప్రయోజనాల కోసం కష్టపడి పని చేశాను. నా వెనుక మాదిగ జాతి మొత్తం ఉంది. వైసీపీ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అనేక అవగాహన కార్యక్ర మాలు చేపట్టాని వివరించారు. కాని నన్ను పార్టీ గుర్తించడం లేదన్నారు. సంతనూతలపాడు నా నియోజకవర్గం. నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానను, మళ్లీ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వ స్థాపనకు శక్తివంచన లేకుండా శ్రమిస్తానని పెద్దిపోగు పేర్కొన్నారు.

## సీఐను కలిసిన జర్నలిస్టులు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఒంగోలు రూరల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంబటి రాజమోహన్‌ను ఆదివారం నాగులప్పలపాడు పోలీస్ స్టేషన్లో స్థానిక జర్నలిస్టులు మర్యాదపూర్వ కంగా కలిశారు. గతంలో నాగులు ప్పలపాడు ఎస్సైగా పనిచేసిన రాజమోహన్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎస్ఐ, సిఐగా విధులు నిర్వహించారు. ఈ క్రమంలో జర్నలిస్టులు సిఐ రాజమోహన్‌ను పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు తమ సహకారం అందించాలని సిఐ రాజమోహన్ కోరారు.

## డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి:ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అర్బన్ కాలనీ అడ్డ రోడ్డు మధ్యలో ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఎస్సై పులి శివ నాగరాజు తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాల నడపాలని అన్నారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# వలసల వరదకు ఆనకట్ట వెయ్యలేని కోన: తాండ్ర

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల లో రోజు వంద లాదిగా పార్టీలు మారుతున్న వైసీపీ కార్యకర్తలకు భరోసా ఇచ్చి అరికట్టే చర్యలు చేపట్టకపోవడం బాధా కరం అని ఆవేదన వ్యక్తం చేశారు ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు. బాపట్ల నియోజకవర్గం లో గడచిన శనివారం పడమర బాపట్ల లోని సుబ్బారెడ్డి పాలెం నుండి అదేవిధంగా బాపట్ల మండలం లోని పూండ్ల, ఈతేరు, భర్తిపూడి మొదలగు గ్రామాల నుండి చాలా మంది వైసిపి నాయకులు,కార్యకర్తలు వైసిపి నీ వీడి తెలుగు దేశం పార్టీలో చేరడం బాధాకరం అని ఇలాంటి చర్యల్ని వైసిపి నాయకుడుగా ప్రజా ప్రతిని ధిగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎంపిటీసీ సభ్యులు, బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షు



లు తాండ్ర సాంబశివరావు తెలిపారు. అధికారం ఉన్న న్నాల్లు ఎన్నో సంక్షేమ పథకాలు పొంది, చివర్లో జగన్ మోహన్ రెడ్డికి అవసరం వచ్చినప్పుడు వెన్నుదన్నుగా ఉండాల్సిన సమయంలో వెన్ను చూపించి పార్టీలు ఫిరాయించటం సరైన పద్ధతి కాదని అన్నారు. సరైన భరోసా ఇచ్చే వారు లేక పార్టీ మారుతున్నారా లేక ఇంకా ఏమైనా స్థానికంగా వేరే సమస్యల వలన పార్టీలు మారుతున్నారా అనే విషయం తెలుసుకొని అరికట్టే చర్యలు పార్టీ పెద్దలు త్వరగా తీసుకోకపోతే భవిష్య త్తులో ఇబ్బంది పడవలసి వస్తుంది అని అన్నారు. వలసల వరద ప్రవాహానికి ఆనకట్ట వేయాల్సిన బాధ్య త కోనపై ఉందని లేనిపక్షంలో వైసిపి స్థానం బాపట్ల కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బాపట్ల నియోజకవర్గం లో రాబోవు రోజుల్లో వైసిపి నాయకులకు కార్యకర్తలకు మంచి రోజులు ఉంటాయి కనుక ఎవరు అధైర్య పడి పార్టీ నీ వీడి వెళ్ళొద్దు అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## అక్రమ చర్చి నిర్మాణాన్ని అడ్డుకున్న విశ్వహిందూ పరిషత్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నందిరాజు తోట, కొండుభొట్ల వారి పాలెం మధ్యలో అనుమతి లేని,అక్రమ చర్చి నిర్మాణాన్ని అడ్డుకున్న విశ్వ హిందూ పరిషత్. రెండు గ్రామాల మధ్య హిందువుల ఇళ్ల దగ్గర మత వైషమ్యాలను రెచ్చగొడుతూ,ప్రశాంత వాతావరణాన్ని చెడగొడుతున్నారని బెజవాడ వెంకటేశ్వర్లు వివరించారు. గతంలో కూడా ఇలాగే ప్రయత్నిస్తే అడ్డుకు న్నామని గ్రామ స్తులు తెలియజేశారు.ఈ రోజు సాయం త్రం గ్రామ సమా వేశం నిర్వహించి,చర్చి నిర్మాణానికి పూనుకొన్న వారికి మరొక సారి మర్యాద పూర్వకంగా చెబుతామని,వినకుంటే ప్రభుత్వ అధికా రులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ ప్రసాద్, మద్దుల వెంకట ేశ్వర్లు,ఉప్పాల నాగరాజు,శ్రీనివాస్,ఉమ్మారెడ్డి రాము, లక్ష్మీసామ్రాజ్యం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దద్దాలను కలిసిన ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి నారాయణ స్వామి కనిగిరి నూతన వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింత లచెరువు సత్యనారాయణ రెడ్డిని కనిగిరిలో మర్యా దపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మన దద్దాల నారా యణ యాదవ్‌ను హనుమంతుని పాడు మండలం నుంచి అత్యధిక మెజారిటీ ఓట్లను వేసి వేయించి గెలు పునకు కృషి చేయాలని అన్నారు.

## 31న నారా భువనేశ్వరి పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో మాజీ ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు సతీమణి భువనే శ్వరి నిజం గెలవాలి యాత్ర ఈ నెల 31న జరుగుతుంది అని మాజీ ఎమెల్యే నారపు శెట్టి పాపారావు, నియోజ కవర్గం పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు పెట్టి జైలులో రిమాండ్‌లో ఉన్న సమయంలో ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆ అక్రమ అరెస్టు సంఘటనను చూసి తట్టుకోలేక మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం చేస్తారని తెలిపారు. ఉదయం 10.00 గంటలకు దర్శి పట్టణంలోని 5వ వార్డులో మరణించిన తురిమెళ్ల పరిశు ద్ధరావు నివాసం కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శిస్తారు. 11 గంటలకు ముండ్లమూరు మండలం సింగ న్నపాలెం గ్రామంలో మరణించిన బత్తిని హనుమంత రావు నివాసం కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శిస్తారు. 12 గంటలకు తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పంచాయతీలోని గుంటి గంగమ్మ వద్ద గల తేజా వృద్ధాశ్రమం నందు జంపాల నరసింహ రావు కుటు ంబ సభ్యుల పరామర్శిస్తారని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజ కవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గీత కర్పూర యజ్ఞం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి రామనామ క్షేత్రంలో 73వ శ్రీరామ నామస్మరణ కోటి మహోత్సవాలు ఆది వారం నాటికి నాలుగ వ రోజుకు చేరాయి.తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, భగవద్గీత పారాయణ, అనంతరం భట్టిప్రోలు నందలి సాధనమండలి బ్రహ్మవిద్యాశ్రమం అధ్యక్షురాలు బుర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో గీతకర్పూర యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కర్పూర యజ్ఞ పూజలో తోకల ప్రసాద్-దుర్గాహారిక దంపతులు పాల్గొన్నారు. సాయంత్ర గం 6 ల నుండి మూడు సమాజాల ఆధ్వర్యం లో విడి విడిగా సోమవారం ఉదయం 6 గంటల వరకు"హరే రామ హరే రామ రామ రామ హరే హరే,హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరే హరే"అర్ధ ఏకాహం ను మూడు సమాజాలు వేరువేరుగా నిర్వహించారు.శ్రీ మల్లేశ్వర భజన భక్త సమాజం ఆర్గనైజర్ కొతరపు గోపాలకృష్ణయ్య, శ్రీవెంకటేశ్వర భజనభక్త సమాజం ఆర్గనైజర్ ఆత్మూరి మురళి సూర్యప్రకాశరావు (మురళి),జై మార్కండేయ భజన సమాజం ఆర్గనైజర్ వంగర వీరాంజనేయులు ఆధ్వర్యంలో తెల్లవారులు అర్ధ ఏకాహం జరిగింది.రాత్రి 7 గంటల నుండి భక్తకోటికి సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను కమిటీ అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు, కాగితఅంజనే యులు,తిరువీధుల దేవాజ,కొన్నిపాటి సత్యనారాయణ, కాగిత అంజనేయులు,వంగర చలమయ్య సిద్ధాంతి, రామనాథం రామకృష్ణ,వంగర నాగేశ్వరరావు సిద్ధాంతి తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## మంచి మిత్రుడుని కోల్పోయాం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల లోని పోలవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గంగినేని ఆదినా రాయణ ఇటీవల మృతి చెందారు. ఆయన దశ దినకర్మ ఆదివారం జరిగా యి. ఈ కార్యక్రమానికి టిడిపి నాయ కులు పమిడి రమేష్, దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ హాజరు అయ్యారు. మంచి మిత్రుడుని కోల్పో యామని పమిడి రమేష్, గరికపాటి వెంకట్ అన్నారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, శంక రాపురం సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి, పోలవరం మాజీ సర్పంచ్ మలేం పాటి మల్లిఖార్జున్, రావెళ్ల శ్రీనివాస రావు, కొర్రపాటి బుచ్చిబాబు, కొర్రపాటి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## చలో విజయవాడ పిలుపునిచ్చిన బాపట్ల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బిజెపి కిసాన్ మోర్చా బాపట్ల జిల్లా కార్యవర్గ సమావేశం బాపట్ల పట్టణం పటేల్ నగర్ లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం లో కిసాన్ మోర్చా బాపట్ల జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సాంబశివరావు సమక్షంలో నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి హాజరయ్యారు. సంస్థాగత విషయాలు గురించి జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో రైతులు గురించి కేంద్రం ఇచ్చే పథకాలను వివరానికి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో పాడీ రైతులకుధరలతో సంబంధం లేకుండా ఒక లీటర్ కి 60 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాము. రేపు ఫిబ్రవరి మొదటి వారంలో విజయవాడలో రైతు గర్జన ఉంది. రైతులందరూ పాల్గొని దాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాను.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి రాఘవరెడ్డి, జోనల్ ఇన్చార్జి వీర రాఘవరెడ్డి అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమా సురేందర్ రెడ్డి, లంక సాంబశివరావు ,స్టేట్ కౌన్సిల్ రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు కార్యవర్గ అధ్యక్షులు ఎన్నిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేం ద్రమైన శ్రీ శక్తి భవనం నందు ఏర్పాటు చేసిన ఎస్‌టియు కార్యవర్గ సమావేశం లో కళ్ళట్టి జగన్ బాబును మరొకసారి జివి తర్లుపాడు మండల ఎస్‌టియు నూతన అధ్యక్షుడిగా కళ్ళట్టి జగన్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా షేక్ నజీర్ అహ్మద్, కోశాధికారిగా సాధు అంజనీకుమార్‌లను ఏకగ్రీవంగా ఉపాధ్యాయులు ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆఫీసర్లుగా మార్కాపురం మండల ఎస్టి యు నాయకులు అక్కల నారాయణ, ఎన్వీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే.ఎర్రయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ మౌలాలి, సంజీవ్ కుమార్, బండి రాజా రమేష్, చినమనగుండ శ్రీనివాసులు, ఎం.వి.సుబ్బారావు, షేక్.అబ్దుల్ షుకూర్, చందలూరి కాశయ్య, ఎస్వి సురేంద్ర కుమార్, వై.రంగస్వామి రెడ్డి, గంగుల రామచంద్రుడు, పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పతనం ప్రారంభమైంది



రేపల్లె, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి అహంకార,అరాచక పాలన కు కౌంట్ డౌన్ ప్రారంభమయ్యిందని రాష్ట్ర టీడీపీ కార్యని ర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలే దని,కొత్త పన్నులు వేసి,ధరలు పెంచి ప్రజల్ని నిరాశపరి చారని ఆరోపించారు.200 వుండే విద్యుత్ బిల్లు నేడు వెయ్యికు చేరిందని తాకట్టుపెట్టి 36 వేల కోట్లు అప్పు తెచ్చి న ఘనుడు జగన్ రెడి అని అన్నారు.ఇప్పటికే 6 గురు ఎమ్మె ల్యేలు,4 గురు ఎంపీలు పార్టీ వదిలారని త్వరలో ఆ పార్టీ కనమరుగు చేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. జగన్ రెడ్డి మోసపు మాటలతో అధికారం చేపట్టి తన నిజ స్వరూపాన్ని బయటపెట్టారన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు తాడిపర్తి మల్లిఖా ర్జునరావు,నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు యరగళ్ళ ధర్మతేజ,రేపల్లె సురేష్,జి.వి.నాగేశ్వ రరావు పాల్గొన్నారు.

## లోకల్ ముద్దు, నాన్ లోకల్ వద్దు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఆదివారం బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. స్థానికులకే గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని వారి గళాని వినిపించారు. ఒక బాలినేని శ్రీనివాసరెడ్డి మినహా మిగతా బయట వారికి సహకరించేది లేదని అన్నారు. గతంలో గిద్దలూరు నియోజకవర్గానికి బయటవారిని తీసుకురావడం వల్ల తీరని నష్టం జరిగిందని ఈసారి స్థానిక కార్యకర్తల నాయకుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకొని స్థానికులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని సీఎం జగన్ కు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ గిద్దలూరు టికెట్టు బాలినేనికి ఇస్తే సహకరిస్తామని తరువాత స్థానికులకు ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థి విజయం సాధించేలా అందరం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరోలు ఎంపీపీ కామూరు అమూల్య, కంభం ఎంపీపీ తులశమ్మ అర్ధవీడు జడ్పిటిసి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మంగమ్మ పల్లెలో కులగనణ విజయవంతం చేయాలి - హెచ్ ఓ



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని నంద నవనం సచివాలయ పరిధిలోని మంగమ్మ పల్లి గ్రామంలో ఆదివారం కులగనణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ కృష్ణారావు పాల్గొని మాట్లాడు తూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు అధికా రులకు సహకరించి కులగణన సర్వేను 100శాతం పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది దొడ్డ నాగేశ్వర రావు, వీఆర్వోలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీపై మెరుపు దాడులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు గిద్దలూరు సబ్ సీఐ కొండ రెడ్డి, గిద్దలూరు పోలీస్ ఎస్ఐ మహేష్ వారి సిబ్బందితో కలిసి ఓబులాపురం తండా అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారు చేయుచున్నారని సమాచారంతో దాడులు నిర్వహించగా సుమారు 900 లీటర్ల పులిసిన బెల్లపు ఓటను కనుగొనడం జరిగింది. సదరు బెల్లపు ఊటను అక్కడే పారబోసి సదరు నాటు సారాయికి ఉపయోగించే ఈ బెల్లపు ఊట యజమాని పై కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపించడం జరుగుతుంది. గిద్దలూరు సర్కిల్ పరిధిలోని కొమరోలు, రాచర్ల, గిద్దలూరు పరిసర ప్రాంతాలలో ఎవరైనా అక్రమ మద్యం తరలించిన అక్రమంగా మద్యం అమ్మిన లేదా నాటు సారా తయారుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే 9440902507 నెంబర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సెబ్ సీఐ కొండారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: పాఠశాలలు అభివృద్ధికి దాతలు సహకారించాలని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌యం కోరారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాలు సౌండ్ సిస్టమ్‌ను అందచేశారు. అదేవిధంగా బాలికలకు క్రీడా దుస్తులను కోటిరెడ్డి అందచేశారు. ఇరువురు దాతలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## శ్రీనివాస్ మృతి తీరని లోటు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మోదేపల్లి పి.హెచ్.సిలో యం.పి.హెచ్.ఏగా పని చేస్తున్న వై.శ్రీనివాసులు మృతి తీరని లోటు అని మారెళ్ల పి.హెచ్.యం.పి హెచ్ఏఓ షేక్ సుభాని అన్నారు. ఆయన మాట్లాడుతూ శనివారం అంత తమతోపాటు ఉండి రెండు రోజులలో రెగ్యులర్ ఆర్డర్‌లు తీసుకునే సమయంలో ఇలా జరగటం బాధాకరమని అన్నారు. శ్రీనివాసులు మృతదేహాన్ని స్వగ్రామం మారెళ్లకు తీసుకురాగ పలువురు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నివాళులర్పించారు.

# విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు నిర్వహణ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కేటీఆర్ టెక్నో స్కూల్‌లో ఆదివారం శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 12వ మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించగా విశేష స్పందన లభించింది. కనిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు 500 మంది పైగా టాలెంట్ టెస్ట్‌కు హాజరయ్యారు. శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి టాలెంట్ టెస్ట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి హాజరై మొదటి ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అంద´జేశారు. సిఎస్పురం మండలం పి నాగులవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బి.చేతన్ రెడ్డి మొదటి ర్యాంక్ సాధించి రూ.15 వేల నగదు బహుమతి,



హెచ్.ఎం.పాడు మండలం మహామదాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ బ్లేస్సి రెండవ ర్యాంక్ సాధించి రూ.12 వేల నగదు బహుమతి, కనిగిరి ఏపీ మోడల్ స్కూల్‌కి చెందిన ఎస్.శ్రీహర్ష, మూడవ ర్యాంక్ సాధించి రూ.10 వేల నగదు బహుమతి, వెలిగం డ్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జె.మేరీ జాస్మిన్, నాలుగో ర్యాంక్ సాధించి రూ.7 వేల నగదు బహుమతి, వెలి గండ్ల మండలం మొగు ల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి.స్నేహ, ఐదో ర్యాంకు సాధించి రూ.5 వేల నగదు బహుమతులు అందుకో వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, ముక్కు కాశిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేలా మెగా టాలెంట్ టెస్టులును 12 సంవత్సరాలుగా శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ శ్యామల కాశిరెడ్డి నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న మదర్ థెరిస్సా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆర్థిక లేమితో ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతిభా పరీక్షలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి, పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం మంచి పరిణామమని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని వెన్ను తట్టి ప్రోత్సహించే శ్యామలా కాశిరెడ్డి లాంటి వారి సేవలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ ఏడాది నుంచి విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పౌష్టికాహారం అందజేస్తామ న్నారు. టాలెంట్ టెస్ట్‌కు హాజరైన విద్యా ర్థుల ందరికీ బ్యాగు, పాడ్, పెన్నులను అందజే యడంతో పాటు భోజన సౌకర్యాన్ని ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి కల్పించారు. సేవా తత్వాన్ని చిన్నతనం నుంచే ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉడుముల నారాయణరెడ్డి, కేటీఆర్ టెక్నో స్కూల్ కరెస్పాండెంట్ దశరథ రామిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాణా ప్రతాప్ నాయక్‌కు ఉత్తమ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అవార్డు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గడికోట సచివాలయం నందు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం నాడు ఉత్తమ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా అవార్డు అందుకున్న కే.రాణా ప్రతాప్ నాయక్‌కు తండ్రి ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గిద్దలూరు బాలికల పాఠశాల వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ కే.రామా నాయక్, తల్లి కే.తులశమ్మ బాయి, భార్య కే.తిరుపతమ్మ బాయి, కుమార్తెలు కే. తరంగిణి బాయి, కే.సహస్ర బాయి, తమ్ముళ్లు కే.రామకృష్ణ నాయక్, కే.రామాంజనేయులు నాయక్, కే.అనంతరామా నాయక్‌లు శుభాకాంక్షలు తెలియచేశారు. అదే రోజు కలెక్టర్ చేతుల మీదుగా వీరి తండ్రి కే.రామా నాయక్ ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గిద్దలూరు బాలికల పాఠశాల



నందు వార్డెన్‌గా, ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకోవడం గమనార్హం. తండ్రి, కుమారుడు అదేరోజు కలెక్టరు చేతుల మీదుగా అవార్డు అందుకున్నందుకు నాయక్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు వీరు ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళామండపంలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవెద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహ



కారంతో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, నల్లమడుగుల యంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, బి.మధు కండక్టర్ (పోరుమామిళ్ళ) కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శివ రాజ్ నగర్‌లో చోరీ

**- రూ.3.50లక్షలు సొత్తు అపహరణ**





దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి నగర్ పంచాయతీ పరిధిలోని శివరాజ్ నగర్‌లోని ఒక ఇంట్లో చోరీ చేసి 3.50లక్షలు సొత్తు చోరీ జరిగిన సంఘ టన శనివారం జరిగింది. పోలీసులు కథనం మేరకు శివ రాజ్ నగర్‌కు చెందిన ఓర్స్ శైలజ ఒంగోలు హాస్పిట ల్‌కు వెళుతు ఇంటికి తాళం వేసి వెళ్ళిం ది. రాత్రి 9గంటలకు ఒంగో లు నుండి ఇంటికి వచ్చింది. ఇంట్లో చూసే సరికి బీరువా తాళాలు పగల కొట్టి అందులో ఉన్నా 7సవర్లు బంగారు ఆభరణాలు, ఆరు వేల రూపాయలు నగదును చోరికి గురైనట్లు తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఒంగో లు నుండి వచ్చిన క్లూస్ టీం వేలి ముద్ర లను సేకరించారు. శైలజ పిర్యాదు మేం కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎ.ఎస్.ఐ రాంబాబు తెలిపారు.

## బహుజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పార్కు నందు ఆదివారం సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు బహుజన ఆత్మీయ సమ్మేళనం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ఆత్మీయ సమావేశం జరిగింది. రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేయబడిన ఈ సమావేశానికి బహుజన నాయకులు కంచర్ల కోటయ్య గౌడ్, కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్, ఎంపిటీసీ మల్లెబోయిన నాగేశ్వరరావు, తొండమల్లు బ్రహ్మయ్య, ఆకుమల్ల కోటేశ్వరరావు, ఇసుకల జయ రాజ్, హెరాల్డ్, నల్లబోతుల వెంకటేశ్వర్లు, శాలివాహన సంఘం అద్దంకి మధుసూదన్ రావు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ సయ్యద్, లాడెన్, బాబు ఖాన్, బయన్న, కొత్తకోట చిన్న పెద్దిరాజు, బట్ట పోతుల రాజయ్య, విభూది జమ్మయ్య, హెరాల్డ్ ఎమ్మార్పీఎస్ దుగ్గపోగు నాగరాజు, అభిశక్త్ కుమార్, పెరికే జయరావు, బిఎల్ రామ్ నాయక్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని రెండు ప్రధాన పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులను బిసి వారికి కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది. ఇంతవరకు బీసీలు ఎమ్మెల్యే ఒకసారి కూడా లేకపోవడం బాధాకరం బీసీలకు టిక్కెట్ ఇచ్చిన పార్టీలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అందరం ఏకమై అభ్యర్థులను అత్యధిక మెదటితో గెలిపించుకోగలమని ఈ సభలో తీర్మానం చేయడం జరిగినది. ప్రస్తుత శాసనసభ్యులు అన్న వెంకట రాంబాబు బీసీలకు తీరని అన్యాయము చేశారు. మార్కెట్ యార్డ్, బీసీ కమ్యూనిటీ హాల్ బహుజనులకు కేటాయిస్తానని చెప్పి నమ్మించి మోసం చేశాడని సభలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది. భవిష్యత్తులో ఈ బహుజనులకు ఎవరికైనా అన్యాయం జరిగినా అందరము కలిసికట్టుగా ఎదుర్కోగలమని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది.

## చంద్రబాబును ఆహ్వానించిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరులో జరిగిన రా..కదలిరాలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును టిడిపి కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జరిగిన సభలో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ

### - ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో తెదేపాలోకి భారీ చేరికలు

అద్దంకి, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం



మనందరిపై ఉందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి పట్టణంలోని 7, 17 వార్డులకు సంబంధించిన వైకాపా నాయకులు,



కార్యకర్తలు పలువురు చిలకలూరిపేటలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి నెట్టివేయబడిందని రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే జనసేన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని అందరూ కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. వైసిపి పాలనలో విసుకు చెంది రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని టిడిపిలోకి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని అన్నారు.

## ఎమ్మెల్యే గొట్టిపాటిని కలిసిన బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగుళూరు టిడిపి ఫోరం సభ్యులు మరియు బిటిఎఫ్ సభ్యులు ముద్రించిన పుస్తకాన్ని



ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించగా ఆ పుస్తకాన్ని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఐటి పరిశ్రమ అభివృద్ధి చెందిందని, గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు ఉన్నత చదువులకు ప్రోత్సాహం ఇస్తూ వారిని ఐటీ ఉద్యోగులుగా చేశారని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేసినప్పుడు ప్రపంచ నలుమూలల నుండి ఐటీ ఉద్యోగులు గళం విప్పేరని ఐ యామ్ విత్ చంద్రబాబు అంటూ ముందుకు వచ్చి తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలకు మద్దతు తెలిపి కేసులకు భయపడక అదరక బెదరక చూపించిన తెగువ మరువలేనిదని కొనియాడారు.

## రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తాం

### - ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





పామూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో టిడిపి విజయఢంకా మోగిస్తుందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కోడిగుంపల గ్రామంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ కక్షపూరిత పాలన సాగిస్తూ ప్రజలను, ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

ప్రశ్నిస్తున్న టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ రైతాంగాన్ని సర్వ నాశనం చేసి ద్రోహిగా నిలిచారన్నారు. బూతు స్థాయి నుంచి సమన్వయంతో పనిచేయాలన్నారు. రెండు నెలలు కష్టపడి పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త నడుంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోటపాటి జనార్ధనారావు, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు,యిర్రి కోటిరెడ్డి, పువ్వాడి రామారావు,పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు) అడుసుమల్లి నరసింహులు, మన్నం రమణయ్య, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటిని ఘనంగా సత్కరించిన టిడిపి శ్రేణులు

దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన దర్శి నియోజకవర్గజనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్‌ను పూలమాలలు శాలువాలతో టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గరికపాటి వెంకట్ మాట్లాడుతూ దర్శి



నియోజకవర్గంలో టిడిపి జనసేన ఓటమి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి ఉందని మరల రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి జనసేన ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ, కోటేశ్వరరావు, మన్నెం గాలయ్య, విప్పర్ల లక్ష్మీ రావు, దుగ్గెంపూడి చెంచయ్య, శృంగవరపు నాగ సుబ్బారెడ్డి, నిమ్మకాయల సుబ్బారెడ్డి, కొత్తం రఘునాథరెడ్డి, కొమ్ముతోటి సుబ్బయ్య, బసవయ్య సద్దాం, అల్లంపల్లి పిచ్చయ్య, చెన్నయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భైరవకోనలో ప్రముఖుల పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం ఒంగోలు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ యం.అంజిరెడ్డి దంపతులు, శ్రీహరికోట



అసిస్టెంట్ సైంటిస్ట్ డి.వి.రావు దంపతులు, డిఇఇ పి.రాజన్న, బెల్లంకొండ విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ మద్దులశ్రీనివాసులు పలువురు పూజలుచేశారు. ఈసందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబఅమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని కుంకుమార్చన పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దురమణారెడ్డి, ఇఓ నారాయణరెడ్డి సూచనల మేరకు అర్చకబృందం దేవస్థానం సిబ్బంది వైస్ ఛాన్సలర్ అంజిరెడ్డి దంపతులను, డి.వి.రావు దంపతులను, డిఇఇ, మద్దుల శ్రీనివాసులు, పలువురిని దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, పర్యాటకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకుందాం

### - టిడిపి ఆత్మీయ సమావేశంలో ఏలూరి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మరో మారు ఎమ్మెల్యేగా చేద్దామని టిడిపి ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని కోడిగుంపల గ్రామంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేసి ఉగ్రను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మన మండలం బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడిందని మరో 80 రోజుల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. టిడిపి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.



## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్ళు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ మొక్కులు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతో పాటు పక్క మండలాలైన సింగరాయకొండ, కొండేపి, మర్రిపూడి, టంగుటూరు, కందుకూరు, పొన్నలూరు మండలం నుంచి అధిక సంఖ్యలో భక్తులు చేరుకుని అమ్మవారి మొక్కులు చెల్లించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ అంటూ ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంచి పెట్టినట్టు ఆలయ ఈవో ఆర్.శివశంకర్ తెలిపారు.



## ఎంఎం కొండయ్యను కల్సిన బీటీఎఫ్ సభ్యులు

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్యను మరియు నియోజకవర్గ యువనేత యం గౌరీ అమర్నాధ్‌ను బెంగుళూరు టిడిపి ఫోరం(బీటీఎఫ్) సభ్యులు కలుసుకున్నారు. స్థానిక టిడిపి



కార్యాలయంలో ఆదివారం బీటీఎఫ్ సభ్యుల ఎంఎం కొండయ్య, యం గౌరీ అమర్నాధ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా బీటీఎఫ్ సభ్యులు గత పది సంవత్సరాలుగా చేసిన వివిధ కార్యక్రమాలన తెలియజేసి బుక్‌ను ఎంఎం కొండయ్యకు అందించారు. అనంతరం ఎంఎం కొండయ్య మాట్లాడుతూ మీ పని తీరు, మీకున్న అంకిత భావం ఎందరికో స్ఫూర్తి అని, ఓటర్ వెరిఫికేషన్‌లో మీ కృషి ఎనలేనిదని, మిమ్మల్ని, మీ పని తీరును మేము చూసామని, మీరు మా నియోజకవర్గంలో ప్రచారం చేయాలని, ఉమ్మడి ప్రకాశం జిల్లాలతో పాటు రాష్ట్రంలోని అన్ని స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలిచేలా కృషి చేయాలని బీటీఎఫ్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశామన్నారు.

# 5న జరిగే 'ఛలో విజయవాడ'ను విజయవంతం చేయాలి




## బిటిఏ పిలుపు, కరపత్రాలు ఆవిష్కరణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 5న ఛలో విజయవాడ జయప్రదం చేయాలని బిటిఏ పిలుపునిచ్చింది. బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో చలో విజయవాడ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పూరు మాధవరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకటరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు విషయంలో సాచివేత ధోరణ అవలంబిస్తూ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలను మానసిక ఆందోళనకు గురి చేసిందని గత రెండు సంవత్సరాల నుండి సరెండర్ లీవ్‌లు చెల్లించలేదు. పిఆర్సీ తరువాత ఇచ్చిన రెండు డి.ఎ ఆరియర్స్ వెంటనే విడుదల చేయాలి, జి.ఓ 117ను రద్దు చేయాన్నారు. 30 శాతం ఐ.ఆర్ ప్రకటించాన్నారు. 12వ పి.ఆర్.సిని వెంటనే అమలు చేయాలి, ఇంగ్లీషు బోధనకు అనుభవం కలిగిన ఇంగ్లీషు ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వాలి, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాన్నారు. యాప్‌ల భారం తొలగించాలన్నారు. సింగిల్, డబల్ టీచర్స్ స్కూల్స్‌ని దృష్టిలో పెట్టుకుని వర్క్ బుక్ అభ్యాసాల సంఖ్యని కుదించాలని, డిఎస్సీ- 2003 టీచర్లకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పాత పెన్షన్ నిబంధనలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.



## కబాడీలో సత్తా చాటిన అగ్నికుల క్షత్రియ విద్యార్థినీలకు సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం మండలంలో దక్షిణపాలెంకు చెందిన అగ్నికుల క్షత్రియ ముద్దుబిడ్డ చింత బంగారమ్మ జాతీయ కబాడి క్రీడలో ప్రతిభ కనబరిచినందుకు, పదోవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మోపిదేవి మాధురి, ద్వితీయ ప్రతిభ కనబరిచిన గోల్లపోతు అనూషలను అగ్నికుల క్షత్రియ మహ సంఘం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మహసంఘం గౌరవ అధ్యక్షులు కొక్కిలిగడ్డ సుబ్బారావు, అధ్యక్షులు కొక్కిలిగడ్డ పరంజ్యోతి, ఉపాధ్యక్షులు సింగోతు బాబులు, ప్రధాన కార్యదర్శి గొల్లపోతు హరి ప్రసాద్, సలహాదారులు కొక్కిలిగడ్డ భగవాన్, శ్రీను బాబు వర్మ, గోపి, వెంకట్రావు, గ్రామ కాపులు, పెద్ద మనుషులు, యువకులు పాల్గొన్నారు.

## మన ఊరు మన గ్రామం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలి

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల



కొండేపి, మేజర్‌న్యూస్: మన ఊరు మన గ్రామం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ టీడీపీ అధికారం రావాలి అంటూ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. ఆదివారం కొండేపి మండలం ఉప్పలపాడు గ్రామం నుంచి వరుసగా జాల్లపాలెం గ్రామం వరకు మన ఊరు మన గ్రామం కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయం దగ్గర పడటంతో ప్రతి కార్యకర్తలు, నాయకులు కలిసిమెలిసి తెలుగుదేశం పార్టీ ఓట్లు ప్రజలచే వేయించే విధంగా చంద్రన్న చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రామాల్లో ప్రతి కార్యకర్తలకు నాయకులపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో ఏ గ్రామాల్లో ఎన్ని ఓట్లు వచ్చినాయి ఈసారి అధిక ఓట్లు వచ్చే విధంగా కృషి పట్టుదలతో పని చేయాలన్నారు చిన్నపాటి సమస్యలు తలెత్తకుండా కలిసిమెలిసి పనిచేద్దాం టిడిపి జెండాను ఎగరవేద్దాం 2019 సంవత్సరంలో కొండేపి నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అంతా శూన్యమని కొండేపి నియోజకవర్గం అభివృద్ధి 2014 నుంచి అప్పట్లో టిడిపి అధికారంతోనే అప్పట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొండేపి శాసన సభ్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సహాయ సహకారంతో ఈ నియోజకవర్గం అప్పట్లో అభివృద్ధి జరగడం తప్ప ఈ ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని మరోసారి గుర్తు చేశారు. ఇప్పటికే ప్రజలు విసిగి చెందిన సైకో పాలను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని దామచర్ల సత్య ఆయా గ్రామాల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు అధ్యక్షులు, కన్వీనర్లు పాల్గొన్నారు.



## 60 కుటుంబాలు టిడిపిలో చేరిక

### – టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కరెంట్ ఆఫీస్ బీసీ కాలనీకి చెందిన 60 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం టిడిపిలో చేరారు. బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉగ్ర పాల్గొని వారికి టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, పందిటి హరీష్, సిద్ధవటం తిరుపతయ్య, కోన చెన్నయ్య, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, షేక్. గౌస్ బాషా పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఒంగోలు నగరంలోని ఏపియుఎస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘటనా కార్యదర్శి సిహెచ్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాల తరబడి పెండింగ్లోఉన్న డిఏ బకాయిలు, సిపిఎస్ అరియర్స్, పిఎఫ్ అరియర్స్, ఏపీ జిఎల్ఐ లోన్లు, సంపదిత సెలవు నగదు తదితర బకాయిలను ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కె.మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్నికల కేంద్రం ఉన్న పాఠశాలలో నాడు-నేడు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులు ఉపాధ్యాయులపైన ఒత్తిడి చేస్తున్నారు. ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న ముఖ ఆధారిత అటెండెన్స్ విధానం ద్వారా ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడి గురవుతున్నారని, ముఖ ఆధారిత అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి.గుణ ప్రసాద్, జిల్లా బాధ్యులు వి.చంద్రశేఖర్, మార్కండేయులు,శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నూర్‌భాషా సంఘం మండల కమిటీ ఎన్నిక



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: నూర్‌భాషా (దూదేకుల) సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక ఆదివారం నాగులుప్పలపాడు జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు షేక్ మస్తాన్ జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి పర్యవేక్షణలో నూర్‌భాషా సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీని మూజువాణీతో ఎన్నుకున్నారు. గౌరవా ధ్యక్షులుగా షేక్ కొద్ద్య సాహెబ్ మండల అధ్యక్షులుగా షేక్ మీరావలి, ప్రధాన కార్యదర్శిగా షేక్ హసన్ సాహెబ్, కోశాధికారిగా షేక్ మీరావలి, ఉపాధ్యక్షులుగా షేక్ బాబు, జాయింట్ సెక్రటరీగా షేక్ మస్తాన్ వలి, మరో నలుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా మూజువాణి ఓటుతో ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్, జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి చేతుల మీదుగా అందజేశారు.

# వైఎస్ షర్మిల పర్యటన విజయవంతంపై ధన్యవాదాలు

### – మీడియాతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: పిసీసీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సారి ప్రకాశం జిల్లా వచ్చిన వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర నాయకత్వానికి జాతీయ నాయకులకి అందరికీ కూడా కృతజ్ఞతలు జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. అంతేకాకుండా ఈ నెల 21వ తారీఖున రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఈరోజు వరకు కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ, దానిలో భాగంగా ప్రభుత్వాన్ని చేసిన అభివృద్ధి గురించి చెప్పమంటే అది చెప్పుకోవడం చేతకాక అభివృద్ధి చేయక మా నాయకురాలు వైయస్ షర్మిల రెడ్డిని వ్యక్తిగత విమర్శలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారని, మరి కాంగ్రెస్ పార్టీ వారి విమర్శల మీద తీవ్రంగా స్పందిస్తూ, విమర్శలను ఖండిస్తూ ఎప్పుడైనా సరే మరొకసారి మా అధ్యక్షురాలు మీద వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధి చెప్తామని ఆమె అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక రాష్ట్రాన్ని అభివృద్ధి చేయక ఆమె ప్రశ్నిస్తూ ఉంటే మీరు వ్యక్తిగత విమర్శలు చేయడం బెదిరింపులకి బాధపడటం అనైతికమన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ రకమైనటువంటి అభివృద్ధి చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని అంతేకాకుండా బెదిరింపులకి, వ్యక్తిగత దూషణలకులకి పాల్పడితే తగిన బుద్ధి చెప్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున రావు, జిల్లా ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు,జిల్లా నాయకులు జాకోబు, సామ్యూల్, కొండలరావు పాల్గొన్నారు.

## రైతు నాయకుడు బసవయ్య మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతు నాయకులు అనిశెట్టి బసవయ్య మృతి రైతులకు తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. మండలంలోని దమ్మనవారి పాలెంకు చెందిన నియోజకవర్గ రైతునాయకుడు, బండ్లమ్మ ఎత్తిపోతల పథకం మాజీ అధ్యక్షుడు అణిశెట్టి బసవయ్య శని వారం తెల్లవారుజామున మృతి చెందారు. దమ్మనవా రిపాలెం లోని బసవయ్య గృహంలో ఆయన మృతదేహాన్ని అన్నం సతీష్ ప్రభాకర్ ,తెదేపా నాయ కులు వేగేశాన నరేంద్ర వర్మ ,మాజీ ఎమ్మెల్యే మంతెన ఆనంతవర్మ,మెండు మహేంద్ర భాస్కర్ ,నక్కల వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ బెజ్జం వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ , మాజీ ఎంపీపీ తాతా లీలా వరప్రసాదరావు సందర్శించి మృతదేహంపై పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రామంలోని పెద్దలు, పలువురు నాయకులు బసవయ్య మృతికి విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఊర్లమ్మకు ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే కోన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణప వరం పంచాయతి చినపులుగు వారిపాలెం వైఎస్సార్ సీపీ నాయకులు పులుగు స్వామి రెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం గ్రామ దేవత ఉర్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, వైస్ ఎంపీపీ పంధరబోయిన సుబ్బారావు, కూచిపూడి శామ్యూల్ జాన్, నాగార్జున రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అతివేగంగా వస్తున్న లారీ ఢీ కొనడంతో మోపెడ్ పై పయనిస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన భట్టిప్రోలు సమీపంలో 216 జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. భట్టిప్రోలు ఎస్ ఐ అంబటి చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా ఏటిమొగ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ అర్జునరావు(55),కృష్ణాజిల్లా నుంచి భట్టిప్రోలు వైపుకు వస్తున్న నేపథ్యంలో,చెరుకుపల్లి నుండి కృష్ణాజిల్లా వైపుకు వెళుతున్న యూరియా ఎరువు లోడు తో కూడిన, లారీ ఢీ కొనడంతో అర్జునరావు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు.మృతుని శవపంచినామా జరిపి, పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ ఐ చంద్రశేఖరరావు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాంపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: టిడిపి కార్యకర్తలకు నాయ కులకు జిల్లా పార్టీ నుంచి వచ్చే ట్రైనర్స్ పార్టీ శ్రేణులకు తెలుగుదేశం పార్టీ నిర్వహించే పథకాలు కార్యక్రమాలు పట్ల సాంకేతిక తను అవగతం చేసుకు నేందుకు శిక్షణ కార్యక్రమం ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రవీంద్ర బా బు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమం జిల్లా నుంచి పరిశీలిలు వచ్చి టీడీపీ బూత్‌లు ఇం చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు అందరూ సాంకేతిక పరిజ్ఞా నంపై పూర్తిగా అవగాహన కోసం ఈ శిక్షణ ద్వారా అవగా హన కల్పించడం జరిగిందని పరిశీలనకు తెలిపారు. గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహాలు పెట్టుకోవడమే కాదు వారి ఆశయాలను పాటించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: మహనీయుల విగ్రహాలను పెట్టుకోవడమే కాకుండా వారి ఆశయాలకు అనుగు ణంగా జాతుల అభివృద్ధి కోసం కృషి చేయాలని రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో చందోలు గ్లోబల్ పీస్ ఫౌండేషన్ జమైకా, విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎదురవుతున్న రుగ్మతలను అంటరానితనాన్ని రూపుమాపటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగజ్జివన్ రావ్ లు చేసిన కృషి మర్చిపోలేనిదని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ తర్వాత బాపూజీ అనే పిలుచుకునే ఏకైక వ్యక్తి బాబు జగజ్జీవన్ రావని ఆయన కొనియాడారు. మారుమూల ప్రాంతానికి కూడా నీటి బిందువులు అందించాలని తపించి దళిత జాతిని అంటరాని వర్గాలుగా చూస్తున్న సమాజంలో ప్రతి ఒక్కరికి నీటిని అందించిన ఘనత బాబు జగజ్జనరావుకి దక్కింది అన్నారు. జాతికి గౌరవప్రదమైన గుర్తింపు తెచ్చిన వ్యక్తులను నిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బాబు జగజ్జీవన్ రావ్ మనుమలు అన్షుల్ అవిజిత్ మాట్లాడుతూ సమాజంలో అన్యాయాలు అక్రమాలు దురాచారాలు అంటరానితనాలను రూపుమాపటానికి



నిరంతరం కృషి చేసిన వ్యక్తి తాత జగజ్జీవన్ రావు అన్నారు. దేశంలోని అత్యున్నత పదవులను అనుభవించి దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం ఎంతగానో కృషి చేశారని గ్రీన్ రెవల్యూషన్ ద్వారా రైతులకు ధాన్యాల కొరత లేకుండా ప్రణాళికలను సిద్ధం చేసిన వ్యక్తి జగజీవన్ రావు అన్నారు. జగజ్జీవరావు ఉప ప్రధానిగా ఉన్న సమయంలో యుద్ధంలో గెలిచారని ఆయన గుర్తు చేశారు. ఆ మహనీయుని బయోపిక్ ను ఫిలిం డైరెక్టర్ దోనేపూడి దిలీప్ రాజా తీయడం అభినందనీయమన్నారు. ఇలాంటి మహనీయుల జీవితాలు రానున్న తరాలకు స్ఫూర్తిదాయకమని వీరి అడుగుజాడల్లో నడుచుకుంటూ జీవితాలను ముందుకు సాగించాలని ఆయన సూచించారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగ%శ% సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావు జీవితాలను ఆదర్శంగా తీసుకొని



ముందుకు సాగుతున్నానని వారి ఆశయాల కోసం అడుగులు వేస్తున్నామన్నారు ప్రతి ఒక్కరం మహనీయుల ఆశయాల కోసం కృషి చేస్తున్నామో లేదో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు దళిత బడుగు బలహీన వర్గాల ఆశయాల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తులను గుర్తు చేసుకోవడం అభినందనీయమన్నారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగల జీవితాలను మార్చడం కోసం బాబు జగజీవన్ రావ్ తన జీవితాన్ని అంకితం చేశారని అలాంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం గర్వించదగిన విషయం అన్నారు విగ్రహాల ఏర్పాటుతో పాటు వారు ఆశయాలను సమాజంలో ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు ఎంఆర్పిఎస్ ఎంఎస్ఎఫ్ ఎం ఈ ఎఫ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోనకు ఘన సన్మానం చేసిన వైసీపీ శ్రేణులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఆశీస్సులతో బాపట్ల జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీగా నియమితులైన కర్లపాలెం షేక్ ఇమ్రాన్ ,జిల్లలముడి ఐల ఏసుబాబులను నియమించడంతో జరిగింది. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతిని పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కర్లపాలెం మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు, బాపట్ల మండల అధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, ఆట్ల నాగేశ్వర్ రెడ్డి, చీరాల



సత్యనారాయణ రెడ్డి, బాపట్ల రోహిత్, పేరలి షేక్ సుభాని, వార్డ్ మెంబర్ జానీ, ఖాదర్ బుడ, చాన్ భాష పాల్గొన్నారు.

## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 5న బిటిఏ ఆధ్వర్యంలో జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిటిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ అంథోని కోరారు. ఆదివారం బిటిఏ ఛలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిరంకుశగా వ్యవహరిస్తున్నదని అన్నారు. గత 5 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల విషయంలో సాచివేత ధోరణి అవలంభిస్తు మానసిక ఆందోళనకు గురి చేస్తున్నదని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవ్‌లు చెల్లించలేదని అలాగే 11 పీఆర్సీ బకాయిలు చెల్లించకుండానే 12వ పీఆర్సీ సమయం



వచ్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం బిటిఏ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో విజయవాడ ధర్నా చౌక్‌లో జరుగుతుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పేదలకు అండగా 'స్వర్ణ'

**- యువ పారిశ్రామికవేత్త విజయ్**

బాపట్ల, మేజర్ న్యూస్: పేదలకు అండగా స్వర్ణ చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తుందని ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ స్పష్టం చేశారు. ఆదివారం నరసాయపాలెంలో 100 మంది పేద మహిళలకు ఆయన చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువ పారిశ్రామికవేత్త విజయ్ మాట్లాడుతూ దిక్కులేని వారికి, వృద్ధులకు అండగా నిలిచేందుకే ఈ ట్రస్ట్ నెలకొల్పారని తెలిపారు. ఆకలితో ఉన్న అభాగ్యులకు కడుపు నింపడమే ట్రస్ట్ లక్ష్యం అన్నారు. ఎలాంటి స్వలాభం లేకుండా తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో దేవాలయాల నిర్మాణాలకు ఇప్పటికే తన శక్తికి మించి కృషి చేశానన్నారు. భవిష్యత్తులో ఇంకా చేస్తానని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సేవ చేయడమే తనకు సంతృప్తినిస్తుందన్నారు. పేదరికంలో మగ్గుతున్న పేదల దీన పరిస్థితి ఏంటో తనకు బాగా తెలుసు అన్నారు. తాను కూడా అలాంటి స్థితిలో నుంచే వచ్చి భగవంతుని దయతో ఓ మంచి స్థితిలో ఉన్నానన్నారు. మనం ఈ భూమి మీద బ్రతికే కొద్ది రోజులు ఇతరులకు మేలు చేస్తూ బ్రతకాలనే సూక్తిని తాను బలంగా



విశ్వసిస్తానన్నారు. ప్రత్యేకించి దళిత, గిరిజన కాలనీల అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. నా జాతి ప్రజల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా శ్రమిస్తానన్నారు.. సహాయంతో తమకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన యువ పారిశ్రామికవేత్త విజయ్ కు గ్రామానికి చెందిన మహిళలు ఆశీర్వాదాలు అందించారు. భగవంతుడు నిండు నూరేళ్లు ఆయనకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దోనే రవి స్వర్ణ ట్రస్ట్ నిర్వాహకులు, జయమని ఎం పి టి సి,చీలికయ్య ,పొట్ల చిట్టి,దోనే విజయ్ కుమారి పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాదిగ జాతిని ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి బాబు జగజ్జివనరావ్



రేపల్లె, మేజర్‌న్యూస్: మాదిగ జాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేసిన ఏకైక వ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రావు అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లు ఏర్పాటు చేసిన బాబు జగజీవన్ రావు విగ్రహ ఆవిష్క రణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించి మూడు దశాబ్దాలు పూర్తయిందని అప్పటినుంచి నేటి వరకు కూడా మాదిగల ఔన్నత్యం కోసం నిరంతరం శ్రమిస్తున్నామన్నారు ఎక్కడ రాజీపడక ఉద్యమాన్ని నడపాలని జాతికి భవిష్యత్తు ఇవ్వాలని ఈ పోరాటంలో ఎన్ని అవాం తరాలు వచ్చినా వాటిని అధిగమించి విజయానికి చేకూరాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. బాబు జగజ్జీవన రావు చరిత్రను దుష్ప్రచారం చేసి ఆయన ఒక నేతగా చూడకుండా జరిగిన అవమానించిన దానిని అధిగ మించి ప్రతి పల్లెల్లో జగజ్జీవన్ రావు విగ్ర హాలు ఏర్పాటుకు నడుం బిగించామ న్నారు ఒకవైపు మాదిగల అభివృద్ధి కోసం పని చేస్తూనే ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ జాతి అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తుందని గుర్తించి మాదిగల హక్కుల కోసం నిరంతర శ్రమిస్తున్నా మన్నారు మాదిగలకే సేవ చేయలేదు అంటరాని వర్గాల ప్రతి ఒక్కరికి ఆయన సేవలు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రతి మాదిగ బిడ్డ ఉన్నత విద్యను అధిరోహించి తమ జీవితాలను ఉన్నత శిఖరాలకు చేకూరేల ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని సమాజం కోసం జాతి కోసం తమ వంతు తాము సహకా రాలు అందించాలన్నారు.

# పార్టీకి కష్టపడి పనిచేసిన వారికే గుర్తింపు

**- వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఇంచార్జ్ హనిమిరెడ్డి**



అద్దంకి, మేజర్‌న్యూస్: పార్టీకి కష్టపడి పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. సింగరకొండ రహదారిలోని పార్టీ కార్యాలయం నందు ఆదివారం ఉదయం నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పని చేసిన వారికి మాత్రమే గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీకి కష్టపడి పని చేసే నాయకులకు కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎటువంటి కష్టం రానివ్వనన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలసికట్టుగా పనిచేసి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని, అదేవిధంగా అద్దంకిలో వైకాపా జెండా ఎగరవేసి అద్దంకి గెలుపు ముఖ్యమంత్రికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణంతోపాటు ఆయా మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, ఎంపీటీసీ, కౌన్సిలర్ లు, వివిధ హోదాలలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన

చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు శ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. 927 మంది హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారని, వైద్య పరీక్షలు చేయించుకున్న 927మందికి నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేశామని శిబిరానికి హాజరైన వారికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మందులు వాడటంతో పాటు ఆహార అలవాట్లు, జీవన విధానం మార్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. షుగర్ వ్యాధితో బాధ పడుతున్నవారు మానసిక ఆందోళన తగ్గించుకునే విధంగా జీవన విధానం మార్చుకోవడం ద్వారా షుగరు నియంత్రణలో ఉంచుకోవచ్చని చెప్పారు. క్యాంపులో డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్ యాదవ్, డాక్టర్ సూర్యప్రకాష్ వైద్యపరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, కామేశ్వరరావు, ఎం.జి.శంకరరావు, కుమార్, ఎ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గగుడి శీను, గోపాల్, సాయి ఫణికిషోర్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు కూడా ఆహారం, తాగునీటి వసతుల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించినట్లు తెలిపారు.

# యస్ఆర్ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం జడ్పీ హైస్కూల్‌లో యస్ఆర్ హాస్పిటల్స్, 60 అడుగుల రోడ్, ఒంగోలు వారు నిర్వహించిన వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, పల్మోనాలజీ, అర్థో విభాగాలకు సంబంధించిన డాక్టర్స్ పాల్గొని పేషెంట్స్‌కి అవసరమైన సలహాలు, సూచనలు చేసి ఉచితంగా



తగిన రక్త పరీక్షలు చేసి ఉచిత మందులు అందించడం జరిగింది. ఈ క్యాంపును గంగవరం పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగవరం గ్రామ నాయకులు యోగిరెడ్డి, సొసైటి అధ్యక్షులు యాడిక యలమంద రెడ్డి, డాక్టర్లు వలి, రమేష్, వెంకటరమణ పాల్గొన్నారు. ఈ క్యాంపు హాస్పిటల్ చైర్మన్, లక్కవరం గ్రామ వాసి డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, డాక్టర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది. ఈ క్యాంపులో 369 మందికి ఉచిత ఓ.పి రక్త పరీక్షలు, మందులు అందజేశారు.

# ఘనంగా గుత్తికొండ యోగేశ్వరుని తిరునాళ్ల మహోత్సవం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పొట్లపాడు గ్రామంలో వెలసిన గుత్తికొండ యోగేశ్వర స్వామి 1013వ తిరునాళ్ల మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెండు విద్యుత్ ఎలక్ట్రికల్ ప్రభలు, సాంప్రదాయబద్ధమైన కోలన్న ఒకటి భజన బృందం ఒకటి ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు జాగార జాతర లో ఆనందాన్ని పంచిపెట్టారు. కురిచేడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిలుపుమేరకు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఒక ప్రభ మీదికి ముఖ్యఅతిథిగా వచ్చారు. అలాగే జనసేన పార్టీ టిడిపి పార్టీ సమ్మేళనంలో గరికపాటి వెంకట్ ముఖ్యఅతిథిగా ఒక ప్రభ మీదికి వచ్చి ప్రసంగించడంతో తిరుణాల మహోత్సవం మరింత జన సందోహంతో కనులు పండుగ సాగింది. వచ్చిన భక్తులకు కమ్మవారి సత్రం స్వామివారి సత్రం మొక్కుబడి ఉన్న భక్తులు అన్నదాన కార్యక్రమాలు కలసి ఏర్పాటు చేశారు. గుత్తికొండ బిల్వంలో మహా తపస్సు చేసి యోగయ్య స్వామి కురిచేడు మండలంలోని పొట్లపాడు గ్రామంలో ఉంటూ చుట్టుపక్కల వారికి తన మహిమ ద్వారా అనేక రుగ్మతలను తొలగిస్తూ ప్రతి వ్యక్తి గుండెలలో కొలువై కూర్చున్న యోగేశ్వరుడిగా నిలిచారు. 1013 సంవత్సరాల క్రితం నుండి ఆయన జీవ సమాధి మొదలుకొని నేటి వరకు పొట్లపాడు గ్రామం తో పాటుగా చుట్టుపక్కల గ్రామంల భక్తులు ఆయనకు ప్రత్యేక పొంగళ్ళు పెట్టి మొక్కుబడులు తీర్చుకోవటం ఆనవాయితీ. ఉపాధి నిమిత్తం ఏ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ ఈ తిరుణాల నాటికి స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కుబడి తీసుకోవటం భక్తుల యొక్క విశ్వాసం నకు నిదర్శనం. ఇప్పటి కూడా ఆయన భక్తులకు పలు రూపాల్లో దర్శనమిస్తూ వారు కోరుకున్న కోరికలకు పరిష్కార మార్గం చూపుతూ తన మహిమల్ని చూపుతూ ప్రతి ఒక్కరికి గురువుగా దైవంగా వెన్నంటే ఉంటాడని భక్తుల యొక్క విశ్వాసం. కనుక మండలంలో ఎన్ని తిరునాళ్లు జరిగిన పొట్లపాడు యోగయ్య స్వామి తిరునాళ్ల ప్రత్యేకత మండలంలో సంతరించుకుంటుంది. కనుక అన్ని వర్గాల ప్రజలు పూర్తి విశ్వాసంతో కులమతాలకతీతంగా స్వామి వారిని సేవించటం స్వామి వారికి ముక్కులు తీర్చుకోవటం ఆనవాయితీ. ఒక నెల తర్వాత కూడా నెలపొంగళ్లో ప్రత్యేకమైన యోగులు పొట్లపాడు గ్రామమునకు వచ్చి స్వామివారి సామాజి వద్ద ప్రత్యేక పూజలు చేసుకుని స్వామి వారి ఆశీర్వాదం పొంది తిరిగి వెళుతుంటారు. ఇలాంటి మహిమలు ఉన్న యోగేశ్వరుని తిరుణాలకు అటు రాజకీయ నాయకులు కూడా చేయి కలిపి భక్తులను ఉత్తేజపరుస్తుంటారు. ఈ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల సమయం కూడా దగ్గరపడటంతో మరింత విశిష్టత సంతరించుకుంది. ఏది ఏమైనప్పటికీ గుత్తికొండ యోగేశ్వరుని స్వామి తిరునాళ్ల మహత్యం అద్భుతం. ఆదివారం మండలమంతా యోగేశ్వర స్వామి ఆరాతో నిండి భక్తులు ఆనంద పరవశితులై భక్తిశ్రద్ధలతో తమ కోరికలను తీర్చుకున్నారు.

# యోగా టీచర్ నారాయణరెడ్డికి సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారి మీటింగ్‌లో భాగంగా ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫుల్ టైం యోగా టీచర్‌గా ఉన్న బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతగా భారతదేశం కోసం మంచి పనులు



ఆలోచించి సేవ చేస్తున్నందుకు అనాధలకు అంత్యక్రియలు, ప్రజలు ఆధ్యాత్మికంగా మంచి జీవితం జీవించడానికి చేస్తున్న కార్యక్రమాలు అలాగే నైజీరియా దేశం నుండి డాక్టరేట్ అందుకున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకునికి ఈ సమావేశంలో మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులందరి ముందు ఘనంగా దుశ్శాలువాతో సత్కరించామని మానవతా స్వచ్ఛంద సంస్థ వారు తెలిపారు. బియస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతికోసమ్ అమరత్వం చెందినరోజు 22 ఫిబ్రవరికి సహకరించాలని కోరారు. అలాగే మానవత స్వచ్ఛంద సంస్థ వారు చనిపోయిన వారు బతికుండే దానికంటే చనిపోయిన తర్వాత కూడా వైభవంగా శాంతిరథంలో స్మశానానికి వెళ్లే విధంగా తయారుచేశారు. చనిపోయిన వారు దుర్వాసన కొట్టకుండా బాడీ ఫ్రీజర్స్ అందజేస్తూ గొప్ప సేవను ఏర్పాటు చేస్తున్న మనసున్న మహారాజులు లాంటివారు నన్ను ఘనంగా సత్కరించినందుకు వారికి శతకోటి వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధికారులు పెద్దలు, దానపరుడు గంజి వీరయ్య, గుళ్ళ రామకృష్ణారెడ్డి, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ గుర్రంకొండ నరసింహులు, విశ్రాంత లెక్చరర్ పాలుగుల్ల శివారెడ్డి, విశ్రాంత బ్యాంకు అధికారి రంగయ్య, విశ్రాంత లెక్చరర్ వీరారెడ్డి, విశ్రాంత డిప్యూటీ డీఈవో కాసీశ్వరరావు, శ్రీనివాసులు, కృష్ణ, మానవతా సభ్యులు పాల్గొన్నారు.

# రజక విద్యా సేవా సంఘం డైరీ ఆవిష్కరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మడియాల స్వామి గుడి ఆవరణలో రజక విద్యా సేవా సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని రజక సేవా సంఘం అధ్యక్షుడు గంజిరపల్లె సాంబశివ అధ్యక్షత వహించారు. సాంబశివ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి రజక సేవా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు, పేద విద్యార్థులకు అనాథ పిల్లలకు స్కాలర్షిప్ అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండేటి రాజా, బూతురాజు వెంకటేశ్వర్లు, వేములపాటి శేఖర్, కొమరోలు ప్రసాద్, పాలకవీటి బాల చెన్నయ్య, గోపాల్, పాండు, ఖాదరయ్య, శ్రీను, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.





# కనిగిరి ఇంచార్జ్ దద్దాల విస్తృత పర్యటన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా మొగులూరులోని కార్యకర్తలతో సమావేశమైన ఆయన పార్టీ గెలుపు కోసం అందరూ పని చేయాలని కోరారు. అనంతరం మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులందరూ ఆయన గృహానికి చేరుకుని నూతన అభ్యర్థి దద్దల నారాయణ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు గుంతక తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు కటికలు వెంకటరత్నం, పీసీపల్లి జెడ్పిటిసి ఓకే రెడ్డి, ఎలుక రమణయ్య, బత్తుల కృష్ణారెడ్డి, మేడం ఆదినారాయణ రెడ్డి, రమణ, భాస్కర్ రెడ్డి, శివరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఆవుల నారాయణరెడ్డి, మేడం వెంకటేశ్వర్ రెడ్డి, గంజి రవీంద్రారెడ్డి, అన్నసాని నారాయణ, పొణ్యం మురళి, దద్దాల రాములు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి గుడి వద్ద వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

మార్కాపురం, మేజర్‌న్యూస్: వికసిత్ భారత్ సంకల్పయాత్ర మార్కాపురం తర్లుపాడు రోడ్డు ఆంజనేయ స్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన సభలో సభా అధ్యక్షులుగా మార్కాపురం మున్సిపల్ కమిషనర్ రవీంద్ర,వైద్య అధికారి రాహుల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వ అధికారులు తీసుకోవాలని మార్కాపురం అసెంబ్లీ పరిధిలో జిల్లాలోనే ఎక్కువ



పీఎం ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు 11,792 చేసిన ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఉజ్వల పథకంలో భాగంగా జిల్లాకు 11వేల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారని, వ్యవసాయ శాఖ మార్కాపురం అసెంబ్లీ పరిధిలో 1200 కోట్ల రూపాయలను వివిధ సబ్సిడీ పథకాలకి యూరియా బస్తాలు మంజూరయ్యాయని మార్కాపురం అసెంబ్లీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం అన్ని పథకాలకి వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి చంద్రశేఖర్, రాజా, శ్రీకాంత్, మద్దెల లక్ష్మి నాగరాజు, స్థానికమ్మ, వెంకటేశ్వర్ రెడ్డి, మురళి, శ్రీధర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపల్లిలో భవిష్యత్ గ్యారెంటీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసన సభ్యులు నారాయణరెడ్డి కుమారుడు కందుల విజ్ఞేశ్ రెడ్డి మార్కాపురం మండలంలోని నాయుడుపల్లి గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి అరాచకాలను వివరిస్తూ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని 2024 సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, బోరిగొర్ల గాలయ్య, ముదిరెడ్డి అశోక్ రెడ్డి, జానపాటి బాలకృష్ణ, రామయ్య, తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి గురైన బాలుడు



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని బాధాపురం గ్రామానికి చెందిన బిందెల చరణ్(8 సం) బాలుడు విద్యుత్ ప్రమాదానికి గుర య్యాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న బిల్డింగ్ పైకి ఆడుకోవడానికి వెళ్లను పిల్లలు పక్కనే ఉన్న వైర్లు గమనించక పోవడంతో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు వెంటనే 108కి సమాచారం ఇవ్వడంతో ఈఎంటి పైలట్ వెలుగొండయ్య పైలెట్ ప్రసాద్ రావు సంఘటన స్థలానికి చేరుకొని బాలుడికి చికిత్స అందించారు. వైద్యం కోసం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు నేర్పించామని 108 సిబ్బంది తెలిపారు.

## ద్వితీయ బహుమతి సాధించిన సవలం బ్లెస్సి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలో ఆదివారం శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన నియోజక వర్గస్థాయి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన 12వ టాలెంట్ టెస్ట్ నందు హనుమంతునిపాడు మండలం మాహమదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని సవలం బ్లెస్సి ద్వితీయ బహుమతి సాధించింది. చిన్నారిని ప్రధానోపాధ్యాయుడు వై.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యయేతర సిబ్బంది అభినందించారు.

## దేవస్థానంలో మంచినీటి స్టోరేజ్ నిర్మాణానికి భూమిపూజ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో భక్తులకు నీటి వసతి ఇబ్బందులు లేకుండా సుమారు ఒక లక్ష లీటర్ల సామర్థ్యం గల మంచినీటి స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఉదయం శుభముహూర్త సమయంలో అర్చకులు ప్రసాదశర్మ అధ్వర్యంలో ఇఓ రమణారెడ్డి, చైర్మన్ చినఆదినారాయణ, దాతలు, పలువురుచే ప్రత్యేక



పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంచినీటి స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి దాతల సహకారంతో కృషి చేసిన బైసాని మధు కండక్టర్ (పోరుమామిళ్ల), టీచర్ సుబ్బారాయుడు, సాంబశివారెడ్డిలకు దేవస్థానం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో ఇఓ, చైర్మన్, దాతలు, ముడుమాల నారాయణరెడ్డి, కొమ్మినేని వెంకటరావు, పోలారపు గురవయ్య, దేవస్థానం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధం కావాలి

- కార్యకర్తలకు అండగా ఉంటాం
- కొండేపి మండలంలో పర్యటించిన సత్య





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం కొండేపి మండలంలోని కే.ఉప్పలపాడు, చిన్న వెంకన్నపాలెం, వెన్నూరు, కట్టుబడిపాలెం, చోడవరం, ముప్పవరం, గోగినేనివారిపాలెం, మిట్టపాలెం, పెరుదేపి, కట్టవారిపాలెం, నేతివారిపాలెం, పెదకండ్లగుంట, జాల్లపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటు ద్వారా రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్తారు అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పచ్చని పల్లెలను సైతం కక్ష కార్పన్యాలతో ఫ్యాక్షన్ గ్రామాలుగా మార్చారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. గ్రామాల్లోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఓటర్లను సమయత్వం చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులుసమిష్టిగా చర్చించి ఓటర్లకు తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయించాలని ఆయన కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం, దామచర్ల కుటుంబం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఏ అవసరం వచ్చినా నేరుగా సంప్రదించవచ్చునని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ సైనికుడిగా పని చేసి కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామిని మూడవసారి శాసనసభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, కొండేపి మార్కెట్ యార్డ్





మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెమోక్రసీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2019 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత గ్రామాలలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పట్టణ అభివృద్ధి పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు.



ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో డెమోక్రసీ అసోసియేషన్ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో మంత్రిచే 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు మాట్లాడుతూ వైసిపి అధికారం 2024లో వచ్చిన తరువాత లక్ష పైగా సచివాలయ వ్యవస్థ ఉద్యోగాలకు కేటాయించడం అది పేద విద్యార్థులకు ఒక వరమని మరోసారి గుర్తు చేశారు. అయితే ఈ వ్యవస్థ ఏర్పాటు చేసిన తర్వాత గతంలో గ్రామాలు ప్రజలు ఏ సమస్య వచ్చినా మండలం కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే అయితే ఈ వ్యవస్థ ఏర్పాటు చేసిన తర్వాత గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయటం ఆ సమస్య అక్కడికక్కడే పరిష్కారం మార్గమునకు చూపుతోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కావున సచివాలయ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సచివాలయ వ్యవస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాల్సిన బాధ్యత జిల్లా అధ్యక్షులు అయిన షేక్ షరీఫ్ షరీఫ్‌కు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శీలం రాము, కె.హనుమంతరావు, ఎస్.కె.అల్లాబక్షు, షేక్ సుభాని పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల వద్దకు చేరిన అదృశ్యమైన కెజిబివి విద్యార్థిని

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం నుండి శుక్రవారం సాయంత్రం కనిపించ కుండా వెళ్ళిపోయిన విద్యార్థిని వల్లేపు అనూష అనే విద్యార్థిని శనివారం శ్రీశైలంలో ఉన్న తల్లిదండ్రుల వద్దకు చేరినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. విద్యార్థిని అదృశ్యంపై కెజిబివి సిబ్బంది, అధికారులు, పోలీసు వర్గాలు, వి.ఆర్.నగర్ ప్రాంతవాసులు టెన్షన్ పడగా విద్యార్థిని క్షేమంగా శ్రీశైలం వచ్చినట్లు కుటుంబసభ్యులు తెలపడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ముందు ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా కెజిబివి సిబ్బంది భాద్యతగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

## శతాబ్ది గాయకుడు ఘంటసాల

- ఘంటసాల పుస్తకావిష్కరణలో కోటపాటి జనార్ధన రావు



పామూరు, మేజర్‌న్యూస్: ఘంటసాల స్వరం తెలుగు జాతికి వరమని టిడిపి రాష్ట్ర నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన రావు అన్నారు. వ్యవసాయ శాఖ ఏడీఈ చల్లా సుబ్బారాయుడు రూపొందించిన ఘంటసాల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలోని కోటపాటి జనార్దన్ రావు స్వగృహం వద్ద ఆవిష్కరణ చేశారు. రాబోయే తరాలకు గుర్తింపు ఉండే విధంగా ఘంటసాల పుస్తకాన్ని చల్లా సుబ్బారాయుడు రూపొందించడం అభినందనీయం అన్నారు. ఘంటసాల పుస్తకావిష్కరణ కార్యక్రమంలో టిడిపి తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, కోట చిన్న వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## చెంచునాయుడుకు ఎంఎం కొండయ్య నివాళి



చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య టిడిపి సీనియర్ నాయకుడు అయిన చెంచునాయుడుకు ఘన నివాళి అర్పించారు. మండలంలోని పాపాయి పాలెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన చెంచునాయుడు దశదిన కర్మకు ఎంఎం కొండయ్యతో పాటు నియోజకవర్గ టిడిపి యువనేత యం గౌరీ అమర్నాథ్‌లు హాజరయ్యారు. చెంచునాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌతారపు జనార్ధనరావు పార్టీ నాయకులు, చెంచునాయుడు కుటుంబ సభ్యులున్నారు.

## అంతర్జాతీయ విలువిద్య పోటీలకు మణిదీప్ రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: అమెరికా లోని లాస్ వెగాస్ నందు ఫిబ్రవరి 1 నుండి 4 వ తేదీ వరకు జరిగే అంతర్జాతీయ విలు విద్యా పోటీల మెగా షూట్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి గొర్రెప్రాటి మణిదీప్ రెడ్డి పాల్గొననున్నాడు.



లింగసముద్రం మండలం వాకమళ్ళ వారి పాలెంకు చెందిన మణి దీప్ గత డిసెబరులో నెలలో పంజాబ్ లో జరిగిన అల్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీల్లో కృష్ణా యూనివర్సిటీ నుంచి పాల్గొన్నారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో రాయపూర్ లో జనవరి 4నుంచి 6 వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొని ఎన్ఆర్ఐటి కి క్వాలిఫై అయినాడు. ఈ సందర్భంగా విలువిద్య సామాగ్రి బహూకరించి మణిదీప్ రెడ్డి ని ప్రోతహిస్తున్న రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ కందుకూరు చైర్మన్ ఉన్నం నళిని దేవి , హరిబాబు దంపతులకు మణిదీప్ తల్లిదండ్రులు విజయభాస్కర్ రెడ్డి ,పార్వతి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫిబ్రవరి 5న చలో విజయవాడ: బిటిఏ

కందుకూరు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారముకొరకు బహుజనటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఐదు



చలో విజయవాడ కార్యక్రమ కరపత్రమును ఆదివారం కందుకూరు డివిజన్ ఆఫీసులో ఆవిష్కరించారు. అనం తరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఒక రాగానే ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తానని, సి పి ఎస్ రద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ ను రద్దు చేయకపోగా జిపిఎస్ అని దేశంలో ఎక్కడా లేనటువంటి దాన్ని తీసుకొచ్చాడు. ఆర్థికపరమైనటువంటి పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, పీఎఫ్ లోన్లు, సరెండర్ లీవులు,, డి ఎ అరియర్స్ లాంటివి వేలకోట్లు బకాయిలు పెట్టారన్నారు. రాష్ట్ర కార్యదర్శి మేడికొండ భాస్కరరావు మాట్లాడుతూ 12వ పి.ఆర్.సిని వెంటనే అమల్లోకి తీసుకురావాలని, ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే డీఎస్సీ ద్వారా పూర్తి చేయాలని కోరారు రాష్ట్ర కౌన్సిలర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జరుగు చలో విజయవాడ కార్యక్రమంలో డివిజన్లోనే అన్ని మండలాలనుంచి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్చి బ్రహ్మయ్య, కందుకూరు మండల శాఖ అధ్యక్షులు ఎం రమణయ్య ఉలవపాడు మండల అధ్యక్షులు పున్నేపల్లి శ్రీనివాసరావు, పొన్నలూరు మండల శాఖ అధ్యక్షులు కస్సుర్తి అంజయ్య, నాయకులు కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కళ్ళగుంట ఎల్లమంద దన్యాసి కోటేశ్వరరావు, శ్రీనివాస రావు, రమణయ్య, పులి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సీజన్‌లో సాగు చేసిన పంటల వివరాలను సర్వే నంబరు వారీగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. చీమకుర్తి మండలంలోని చినరావిపాడు



గ్రామాలల్లో వరి, శనగ పంటల ఈ పంట నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రతి రైతు తాము సాగు చేసిన పంటకు సంబందించిన వివరాలు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ ప్రక్రియను పరిశీలించారు. రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ కర్షకు యాప్‌లో రైతులు సాగుచేసుకుంటున్న పొలం వివరాలు నమోదు చేసుకోవాలి, రైతులు ఆధార్ జిరాక్స్, పొలం పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్‌ను తీసుకొని రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులును సంప్రదించి పంట నమోదు చేపించుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టపరిహారం పొందాలన్నా, వైఎస్సార్ ఉచిత పంటల భీమా పథకం వర్తించాలన్నా ప్రభుత్వం నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించే ధాన్యం కొనుగోలు చేయాలన్న పథకం వర్తించాలన్నా, వ్యవసాయశాఖ నుంచి సబ్సీడిపై అందించే వాటిని పొందాలన్నా తప్పని సరిగా పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బి.రమేష్, చీమకుర్తి మండల వ్యవసాయశాఖ అధికారి డి.వి.భాస్కర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కుమార్, రైతులు తదితరులు.

## నూతన ధ్వజస్తంభం గ్రామోత్సవం

### - కర్పూర హారతులతో నీరాజనాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శాక్తే యుగాలనాటి సుప్రసిద్ధ శివ క్షేత్రమైన శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రంలో గత ఏడాది ఏప్రిల్ 21 తేదీన తుఫాను ఈదురుగాలులకు ఆలయం లోని విరిగి నేల పాలైంది. ఈ క్షేత్రంలో ఈ దూకి స్తంభాన్ని 2001లో వేద పండితులతో మేళ తాళాలతో చేశారు ప్రతిష్ట చేశారు. అయితే ఊహించని విధంగా గత ఏడాది 21వ తేదీ ఏప్రిల్‌లో నేలకు వరిగిపోయింది. జరిగిన వెంటనే ఆలయ కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి అర్చకులు విశ్వ నారాయణ శర్మ పాలక మండలి





సభ్యులు ఆలయ మాజీ చైర్మన్ బొబ్బిశెట్టి పద్మజ మల్లికార్జున రావులు రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ జరిగిన విషయం విన్నవించి స్వయంగా తీసుకువచ్చి పరిశీలించారు. కార్తీక మాసంలో మంచి ముహూర్తం చూసి ప్రతిష్ట చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని పాలకమండలి సభ్యులు దేవస్థానం వారు ధర్మాదుషకు దేవాదాయ ధర్మాదాయ శాఖకు విషయం తెలియజేశారు. ఇంతలో ఎన్నో ఏళ్ల నుండి ఆలయ ప్రధాన పూజారి విశ్వం నారాయణ శర్మ పూర్వీకుల నుండి ఆలయంలో అర్చకత్వం చేసిన వారి మూడు కుటుంబాల నుండి తామే స్తంభం ప్రతిష్ట చేస్తామని ఆ ధ్వజస్తంభం ఖర్చును ఖర్చును తామే భరిస్తామని ధూపాటి సుందరయ్య పార్వతమ్మ కుమారులు కుమార్తెలు విడుపూరి రామలింగేశ్వర శర్మ సుక్కమాంబ వెల్లటూరి చిన్న వెంకటేశ్వర్లు, ప్రస్తుతం శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో ప్రధాన అర్చకులు ధూపాటి పాలంక ప్రసాద్ శర్మ శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వ నారాయణ శర్మ లు ఈ ధ్వజస్తంభాన్ని కొనుగోలు చేసి రానున్న మహాశివరాత్రి లోపు ఆలయ సాంప్రదాయాలతో పూజలు నిర్వహించి ప్రతిష్టిస్తామని తెలిపారు. ఈ ధ్వజ స్తంభాన్ని గ్రామ పంచాయతీలోని బ్రహ్మంగారి కాలనీ వద్ద నుండి అమరావతి అనంతపురం హైవే రహదారి నుండి గ్రామంలోకి మేళ తాళాలతో వేద పండితుల మంత్రాలతో గ్రామోత్సవ నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఎదురేగి స్వాగతం పలికి కర్పూర హారతులు ఇచ్చి ప్రతి ఒక్కరూ కొబ్బరికాయలు కొట్టి దర్శించుకుని నమస్కరించుకున్నారు. మహా శివరాత్రి రానున్న సందర్భంగా భక్తి భావంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో హర్షణీయమని శుభసూచకమని మండల ప్రజలు ఆనంద ఉత్సవాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మూడవ సచివాలయం తనిఖీ చేసిన ఆర్‌డిఓ



పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి నగర పంచాయతీ పరిధిలో జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది. ఈ ప్రక్రియను కనిగిరి ఆర్‌డిఓ పి.జాన్ ఎర్విన్ ఆదివారం మూడో సచివాలయంలో పరిశీలించారు. ఈసందర్భంగా మండల స్థాయిలో ప్రక్రియ ఎలా జరుగుతుందని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. త్వరతగతిన ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయన వెంట విఆర్ఓ కిలారి సుబ్బారావు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను

చీరాల, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మాజి మంత్రి డాక్టర్ పాలేటి రామారావు అన్నారు. మండలంలోని కీర్తివారిపాలెం గ్రామంలో శనివారం రాత్రి గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా



డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ పార్టీ టిక్కెట్టు ఇస్తే పార్టీ తరఫునా పోటీ చేస్తానని, లేని పక్షం లో స్వతంత్ర్య అభ్యర్దిగా పోటీ చేస్తానని అన్నారు. పాలేటి నిర్ణయం పట్ల స్పందించిన గ్రామ పెద్దలు ఎప్పటిలాగే మేమందరం మీతో కలిసి ప్రయాణం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలికా శ్రీనివాసరావు, వడ్లమూడి సుబ్బారావు, మసనం శ్రీనివాస ర రావు, కొమ్మనబోయిన సుబ్బారావు, వడ్లమూడి జాలరామ్, కరేటి నాగేశ్వరరావు, కీర్తి బ్రహ్మయ్య, దబ్బకూటి బ్రహ్మయ్య తదితర గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కిరాణా మర్చంట్‌చే ఉచిత వైద్య శిబిరం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైట్ నెట్వర్క్ హాస్పటల్ సహకారంతో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. స్థానిక గంజిపాలెంలో ఆదివారం డాక్టర్ సాంబశివరావు(ఎండీ జనరల్), డాక్టర్




నాగూర్(క్రిటికల్ కేర్ మేనేజ్మెంట్) లు ఉచిత వైద్య పరీక్షలను బాధితులకు అంద జేశారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, గుండె దడ, ఆయాసం, గ్యాస్ ట్రబుల్ వంటి వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు అందజేసి 60మంది రోగులకు అవసరమైన సూచనలు, సలహాలు డాక్టర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్‌కుమార్, శైలేష్‌కుమార్, జి శ్రీనివాసరావు, మద్దాల మారుతీప్రసాద్, హాస్పటల్ సిబ్బంది నబీ, రాణి, శేషరత్నం తదితరులున్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### - అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. ఆదివారం బల్లికురవ మండలం కేంద్రం బల్లికురవ గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు చర్చిలో ప్రార్థన కార్యక్రమంలో హనిమిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడం, అదేవిధంగా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి వారికి అన్ని విధాల చేదోడువాదోడుగా ప్రభుత్వం చేయూత ఇవ్వడం జరిగిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాల ల రూపురేఖలే మార్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా నవరత్నాల తో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గ్రామాలలో ఏవైనా ఇంకా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వమే ప్రతి ఇంటి దగ్గరికి వచ్చి వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్టా సుధాకర్, ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, మండల నాయకులు గుర్రం రంగారావు, ఏల్చూరి రవీంద్ర, శ్రీనువలి, శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యమ్.అశోక్, పలస నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## రిటైర్డ్ పిఆర్‌ఓ నాగరాజును పరామర్శించిన దామచర్ల సత్య

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి మండలం కట్టవారిపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ పిఆర్‌ఓ నాగరాజు అనారోగ్యంతో ఉండగా ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పరా మర్శించారు నాగ



రాజుకు అనారోగ్యంకు గల కారణాలు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. నాగరాజు కుటుంబానికి ఎప్పుడు టిడిపి అండదండలు ఉంటాయని వారి కుటుంబాన్ని భరోసా కల్పించారు. వీరి వెంట కొండేపి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి పలువురు టిడిపిలోకి చేరిక

రఘునాథపురం బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు

కొత్తపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు చేరిక

టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు, రఘునాథపురం కొత్తపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో జరిగిన టిడిపిలోకి చేరికల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ అసమర్ధ పాలన నచ్చక టిడిపిలో చేరినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధనరావు, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, శ్రీ అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), యిర్రి కోటిరెడ్డి, దుద్దుకూరి మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.





# ఇళ్ల పట్టాలు ఇవ్వడం నీ వల్ల కాదు....!!

- ఎన్నికల ముందు భూటకపు మాటలను ప్రజలు నమ్మరు
- బాలినేని కన్ను పడితే భూములైన, బిల్డింగ్‌లైనా కబ్జానే....
- మేయర్ పిచ్చి మాటలు మానుకోవాలి
- బాలినేని వ్యాఖ్యలపై దామచర్ల ఫైర్
- 45 డివిజన్‌లో జనం కోసం జనార్ధన్, బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నీ మాయ మాటలను నమ్మేందుకు ఒంగోలు ప్రజలు సిద్దంగా లేరని, 25 వేల ఇళ్ల పట్టాల పంపిణీ ఓ భూకటమని, ప్రజలకు అర్ధం అవుతోందని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఆదివారం బాలినేనిపై ఫైర్ అయ్యారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని నగరంలోని 45వ డివిజన్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు.గ్రామంలో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా మీడియా తో మాట్లాడారు. ఇళ్ళ పట్టాలను దామచర్ల అడ్డు కుంటున్నారని, మళ్లీ ఇలా జరిగితే దామచర్ల ఇంటిని ముట్టడిస్తానంటూ బాలినేని చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా దామచర్ల స్పందిం చారు. నీ కపట రాజకీయాలు అందరికి తెలుసు అన్నారు. కారులో పోతా కన్ను పడితే ఆ భూమి కాని, బిల్డింగ్ కబ్జాకు గురి కాక తప్పదు. గ్రానైట్ క్వారీలో లంచాలు తీసుకోవడం ఎవ్వరికి తెలియదు. ఎన్నికల ముందు 25 వేల ఇళ్ల పట్టాలు అంటూ భూటకపు మాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్నికల కోడ్ వస్తుంటే నువ్వు ఎలా ఇళ్ల పట్టాలు ఇస్తావని ప్రశ్నించారు. పట్టాలు ఇవ్వడం నీ వల్ల కాదని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో నీకు ప్రజల చేతుల్లో గుణ పాఠం ఖాయమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పి. వెంకటేశ్వరెడ్డి, బండారు మదన్, వేమూరి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు అరిటిపల్లి చెంచిరెడ్డి, పగిడి రాములు, యాదల రాధా,తోక వీరయ్య, గోళ్ళ వెంకటేశ్వర్లు, పల్లపోతు వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామచర్లను గెలిపించుకుందాం...

ఒంగోలును అభివృద్ధి చేసుకుందాం - 8వ డివిజన్‌లో 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ'





ఒంగోలు, మేజర్‌న్యూస్: దామచర్లను గెలిపించుకుందాం, ఒంగోలును అభివృద్ధి చేసుకుందామని దామచర్ల నాగసత్యలతమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ' కార్యక్రమాన్ని ఆదివారం ఒంగోలు నగరంలోని 8వ డివిజన్‌లో స్థానిక మహిళలుతో కలిసి సమస్యలు గురించి మాట్లాడారు. దామాచర్ల జనార్ధన్ హయాంలో 8వ డివిజన్‌లో రూ 4 కోట్ల రూపాయలుతో అభివృద్ధి చేశారని వివరించారు. కాని ఈ ప్రభుత్వం మాత్రం మాటలకే పరిమితం అయ్యిందని స్థానిక మహిళలు వాపోతున్నారు. అందుకే ఇప్పుడున్న ప్రభుత్వానికి అతి త్వరలో ఇంటికి పంపుతామని మహిళలు తెలిపారు. రానున్న ఎలక్షన్స్‌లో అందరు కష్టపడి పనిచేసి నారా చంద్రబాబు నాయుడుని, ఒంగోలు నగర ప్రజల అభిరుద్ది ప్రదాత దామచర్ల జనార్ధన్ అన్నని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఒంగోలు నగరంలో మరింత అభివృద్ధి బాటలో నిలపాలని నిర్ణయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసిల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం :ముత్తుముల



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసిలకు అన్నీ విధాలుగా సంక్షేమం అందించే బాధ్యత తెలుగుదేశం పార్టీదేనని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా బేస్తవారిపేట పట్టణంలో మండల బీసీ సోదరులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ బీసీ సోదరుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీ సోదరులకు సంక్షేమం అందించక పోగా, వారిపై దాడులు చేయటమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో బీసీల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు. రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్న బీసీ ద్రోహి జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులంతా తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు దూదేకుల సైదులు, ప్రధాన కార్యదర్శి ముప్పూరి రాము, మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహా యాదవ్, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు బోయిళ్ల రోషన్‌బాబు, మాజీ సర్పంచులు గాజుల విశ్వనాధం, మద్దూకూరి కోటయ్య, దూదేకుల మాబు, దూదేకుల ఆదాం, కోరముట్ల శ్రీనివాసులు, కాలెయ్య, పానకాలు, సందు రమేష్, భైరగాని శంకర్, బఱెంకల పాండు, చిన్న పాండు, దూదేకుల సాయి, సున్నపు అనిత, కిషోర్, మహేంద్ర, బరా ఇమామ్, బాబులయ్య, కాశయ్య, ఉప సర్పంచ్ కాశయ్య, మాజీ సర్పంచ్ కోటేశ్వర రావు, షేక్ రషీద్, షేక్ సుల్తాన్, పీ.వీ.పురం సర్పంచ్ ఉండేల వెంకటనారాయణరెడ్డి, చిన్న ఓబీనేని పల్లె సర్పంచ్ శ్రీనిశ్వరరెడ్డి, తీగిరెడ్డి భూపాల్ రెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ముంతల మధుసూదన్ రెడ్డి, పార్లమెంట్ నాయకుకు లంకా నరసింహా రావు, టీడీపీ బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

# మహిళా సాధికారతకు జగనన్న పెద్దపీట

- వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో బాలినేని



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా సాధికారతకు జగనన్న పెద్ద పీట వేశారని మాజీ మంత్రి, శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా నాలుగోవ విడత సంబరాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలప్పుడు డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా పొదుపు రుణాలను విడతల వారీగా అన్నిటిని మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ నిలబెట్టుకుంటూ విడతల వారీగా వారి అకౌంటులకు జమ చేస్తూ అక్క చెల్లెమ్మల నమ్మకాన్ని సంపాదించగలిగారని తెలియజేశారు. గత తెలుగు దేశం ప్రభుత్వం డ్వాక్రా అక్కచెల్లెళ్లకు పూర్తి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చంద్రబాబునాయుడు ఆహామీని నిలబెట్టుకోలేకపోయారని పైసా కూడా రుణమాఫీ చేయలేదని తెలియజేశారు. ఈ ఒంగోలు నియోజక వర్గంలో ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం ఇంత ఆలస్యం అవటానికి ప్రధాన కారణం తెలుగుదేశం పార్టీ మనం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వటానికి సిద్ధం చేసిన స్థలం పై కోర్టుకు వెళ్లి నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వకుండా అడ్డుపడ్డారని తెలియజేశారు. ఎంతమంది అడ్డు వచ్చినా రేపు నెలలో ఇంటి స్థలం లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేస్తామని స్థల సేకరణ కొరకు జగన్మోహన్ రెడ్డి 231కోట్ల రూపాయలు సాంక్షన్ చేశారని ఇందుకు జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గంలో ఎప్పటినుంచో నీటి సమస్య ఉందని ఆనీటి సమస్యను తీర్చమని జగన్మోహన్ రెడ్డిని అడగ్గా 350 కోట్ల రూపాయలు సాంక్షన్ చేశారని వాటికి సంబంధించి టెక్నికల్ సాంక్షన్ కూడా పూర్తయిందని రానున్న ఏడు ఎనిమిది నెలల కాలంలో గత 60సంవత్సరాల నుండి ఏవైతే పాత పైపులైన్ల వలన సక్రమంగా నీరు రాక ఇబ్బంది పడుతున్నారో వాటి స్థానంలో కొత్త పైపులైన్లు వేసి ప్రతి కుటుంబానికి ప్రతిరోజు నీరు ఇచ్చే విధంగా చేస్తానని అక్క చెల్లెమ్మలకు హామీ ఇస్తున్నానని తెలియజేశారు. ఎవరైనా పేద బడుగు బలహీన వర్గాలు నిరుపేదలు ఇబ్బందులు పడుతుంటే వచ్చి నన్ను కలవచ్చని నేను వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని పేరుపేరునా ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నానని తెలియజేశారు.



# షర్మిల బహిరంగ సభ విజయవంతంపై ధన్యవాదాలు

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కొండేపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్ర వ్యాప్త జిల్లాల పర్యటనలలో భాగంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రజల నుండి అనూహ్యంగా విజయవంతమైనందుకు అందులో భాగస్వాములైన కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, మండల అధ్యక్షులకు కార్యకర్తలకు పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు షర్మిలా రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించడం ప్రాజెక్టు దగ్గర కొట్టుకుపోయిన గేట్లను పరిశీలించడం ప్రాజెక్టు భద్రతపై ఆందోళన నిర్వహించడం ప్రకాశం జిల్లా ప్రజలకు భరోసా కల్పించడం శుభ పరిణామం అని ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా రావాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు అనూహ్యంగా ఉండాలన్న, విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కాకుండా ఉండాలన్న, రాజధాని నిర్మాణం శరవేగంగా పూర్తి కావాలన్నా,పోలవరం త్వరలో పూర్తి చేయాలన్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే తప్ప పూర్తి కావని కావున రాబోవు రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో రాబోవు 15 రోజుల్లో కాం గ్రెస్ పార్టీలో చేరికలు భారీ స్థాయి లో ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. షర్మిల సభను విజయ వంతం చేయడంలో జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి పాత్ర కీలకమని కొనియాడారు. ఇతర నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, డిసిసి ఉపాధ్యక్షులు పయనం మధు,టంగుటూరు మండల అధ్యక్షులు దార్ల ఆంజనేయులు, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఎస్.కె రసూల్,మర్రిపూడి మండల అధ్యక్షులు మాల కొండయ్య, కొండేపి మండల అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, జరుగుమల్లి మండల అధ్యక్షురాలు కాకి స్నేహ, పొన్నలూరు మండల అధ్యక్షులు నీలం కృష్ణ, డాక్టర్ శ్రీపతి సురేష్, దండేల కృష్ణ, చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు అఖిల్, నిఖిల్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ సామాజిక వర్గ ఆత్మీయ సమావేశం

## - మాదిగలు ఐక్యంగా ఉందాం - దుడ్డు వినోద్ కుమార్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగలు ఐక్యంగా ఉండి రాజ్యాధికార ఫలాలు అందరికీ అందేలా పాటుపడుదామని నాయకులు ప్రసంగించారు. మద్దిపాడు మండలం వెల్లంపల్లి ఆవాస్ హెూటల్లో ఆదివారం జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశంలో మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాదిగల ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు దుడ్డు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పలు అంశాలపై చర్చించుకున్నారు ప్రస్తుతంవైసిపి ఇన్చార్జిగా వచ్చిన మంత్రి మేరుగ నాగార్జున అదే విధంగా మాదిగలకు ప్రాధాన్యత అన్ని రంగాల్లో కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన ఐక్యతగా ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పనిచేయాలని తీర్మానించుకున్నారు. దీంతో పాటుగా నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు రావాల్సిన రాజకీయ వాటాను సాధించుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారానికి దూరంగా ఉండకూడదని తీర్మానించుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మాదిగలను విస్మరిస్తే వారికి తగిన గుణపాఠం ఎలా చెప్పాలో చెబుదామన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డవరం మాజీ ఎంపీటీసీ కొత్త సుమన్, గార్లపాడు మాజీ ఎంపీటీసీ అనపర్తి చిరంజీవి, యాకోబు, జ్యోతి, యోహాను, కావూరి ఏసోబు పాల్గొన్నారు.

# 18 బ్లాక్‌లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణం 18వ బ్లాక్ నందు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇమ్మడి కాశీనాథ్ 18వ బ్లాక్ నందు శ్రీ సీతారాముల వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎన్.వి.సురేష్, మార్కాపురం జనసేన నాయకులు విజయరావు నరసింహ రావు, ఈర్నపాటి సుబ్బారావు, కురుకుందు అల్లురయ్య, జీవన్, నక్క రమణ, నక్క కొండలు, మట్టం లక్ష్మణ్, కంభం రామయ్య, నాగేంద్ర బాబు, నాయుడు, శివ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడుకొండలు జీవితం దళిత విద్యార్థులకు ఆదర్శం

## - ఒంగోలు ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.లక్ష్మణ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆదివారం సాయంత్రం 6గం.లకు స్థానిక సంతపేటలోని ఎస్సీ బాలికల వసతి గృహం నందు ఏడుకొండలకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఐ వ్రాత పరీక్షలలో కృషి చేసి అర్హత సాదించిన దళిత యువకుడు నెలటూరి



ఏడుకొండలు సన్మాన సభకు విచ్చేసిన ముఖ్యఅతిథి ఎం.లక్ష్మణ్ ఉమ్మడి ప్రకాసం జిల్లా వలేటివారి పాలెం మండలం పొలినేనిపాలెం గ్రామం దళిత కుటుంబలో జన్మించిన అతి నిరుపేద జీవితం దళిత విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఏడుకొండలు జీవితంలో అనుభవించిన కష్టాలు మనకు స్ఫూర్తిగా నిలవాలని, ఆయన ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉద్యోగ సమయంలో ఎలాంటి వొత్తిడులకు లొంగక, చట్ట ప్రకారం నడుచుకొని పేద వారికి న్యాయం చేయాలని కోరారు. జైభీం వాయిస్ అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుచు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను, ఆయన సిద్ధాంతాన్ని దళిత,బహుజన విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని కుల,మతం లేని సమాజం కొరకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమలో జైభీం పీపుల్ జె.ఏ.సి అధ్యక్షులు అంబటి కొండలు రావు, రామబాయ్ అంబేడ్కర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బల్లికురవ వెంకట్, బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి ఎం.సరిత, దళిత, బహుజన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎ ఇమ్ ఫర్ సేవ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: 'ఎఇమ్ ఫర్ సేవ'(జివి కే సి) బాలుర వసతి గృహం నందు శ్రీ చాట్రాశి ప్రతాప్ కుమార్ వీరి ధర్మపత్ని వీరాంజమ్మ మనుమరాలు చి. హర్షిని పుట్టినరోజు వేడుకల సందర్భంగా విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్స్ పంచి పెట్టడంతో పాటు విద్యార్థుల భోజనం నిమిత్తం రైస్ బ్యాగు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ మా మనుమరాలు ఇక్కడ ఉన్న చిన్నారులతో కలసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం మా కుటుంబ సభ్యులకు ఎంతో ఆనందం కలిగిందని ఇక్కడ మా జోతిర్మయి దేవాంగ సమితి అధ్యక్షుడు రవి బాబు సన్మాన కార్యక్రమం పట్టభద్రుల సంఘం ఏర్పాటు చేసినపుడు కార్యక్రమానికి రావడం జరిగిందని, విద్యార్థులకు నేర్పుతున్న క్రమశిక్షణ, విద్యా అభివృద్ధి చూసి మేము ఈరోజు ఇక్కడికి రావడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక సుబ్రహ్మణ్యం, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



# అచ్చెన్నాయుడును కల్సిన పులి వెంకటరావు

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడును అక్కాయిపాలెం ఎత్తిపోతల పథకం సంఘం మాజి ప్రెసిడెంట్ పులి వెంకటరావు కలుసుకున్నాడు. రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఆదివారం అచ్చంనాయుడును పులి వెంకటరావు మర్యాద పూర్వకంగా కలుసుకుని తన వివరాలను అందజేసి, వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పులి వెంకటరావు విలేకర్లతో వివరాలు తెలుపుతూ అచ్చంనాయుడును కలుసుకుని తన బయోడేటాను అందజేసి, దానిని నారా చంద్రబాబునాయుడుకు, నారా లోకేష్‌కు కూడా అందజేయాలని కోరానన్నారు. బీసీలకు నియోజకవర్గంలో ప్రాధాన్యత కల్పించాలని, అందులోనూ యాదవుల తరఫునా 2024 ఎన్నికల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు తనకు ఇప్పించాలని కోరానని పులి వెంకటరావు తెలిపారు. అచ్చంనాయుడు ఈ విషయాన్ని బాబుగారి ధృష్టికి, లోకేష్ ధృష్టికి తీసుకెళ్ళి పరిశీలన చేస్తామని అన్నారని తెలిపాడు. తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు నాకు ఇస్తారని ఆశిస్తున్నానని పులి వెంకటరావు అన్నారు.



# చీమకుర్తి ఎస్టీయుశాఖ నూతన అధ్యక్షునిగా 'శ్రీనివాసరావు' ఏకగ్రీవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండల ఎస్టీయుశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. చీమకుర్తి మండల ఎస్టీయు శాఖ నూతన అధ్యక్షునిగా కె.శ్రీనివాసరావు (తెలుగు,జెడ్పీహైస్కూల్ పల్లామల్లి), ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్ భాషా (ఎస్‌జిటి, ఆర్.ఎల్.పురం), ఆర్థిక కార్యదర్శిగా డి.రమణయ్య, (ఎస్.ఏ. ఇంగ్లీషు,జడ్‌హైస్కూల్, పి.నాయుడుపాలెం),ను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. అలాగే జిల్లా కౌన్సిలరుగా డి.నాగయ్య, (ఎస్.ఏ.మ్యాథ్స్, దేవరపాలెం), ఆర్.శ్రీధర్, పి.మల్లేశ్వరి, జి.సి.హెచ్.ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఆదివారం సాయంత్రం చీమకుర్తి మండల ఎస్టీయూ సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన కార్యవర్గంను రాష్ట్ర బాధ్యులు వెంగల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చల్లా శ్రీనివాసరావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి నరసింహారెడ్డిసమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎనుకోవటం జరిగింది. ఈ సందర్భంగా పలు విషయాల గురించి యూనియన్ బాధ్యతల గురించి వచ్చినటువంటి సభ్యులతో చర్చింటం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటూ నూతన కమిటీకి అభినందలు తెలియజేశారు.

# విశ్వబ్రాహ్మణులకు రెండు అసెంబ్లీ సీట్లు కెటాయించాలి

పొదిలి,మేజర్‌న్యూస్ : రెండు అసెంబ్లీ సీట్లు కెటాయించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక దర్శి రోడ్డులోని నాగేశ్వరరావు టింబర్ డిపోలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల మద్దతు



కావాలంటే రెండు అసెంబ్లీ సీట్లతో పాటు, ఎమ్మెల్సీ ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి నెలలో పేద విశ్వబ్రాహ్మణులకు ఉచిత ఉపనయనాలు చేయాలని కనిగిరి పురోహిత్ పరిషత్ నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలోని విశ్వబ్రాహ్మణులు ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. జరుగుమల్లికి చెందిన పేద విద్యార్థికి రూ.12వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఉన్నత చదువుల కోసం అందచేశారు. సంఘం అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు సుతార శ్రీనివాసులు, కుందుర్తి సీతారామాంజనేయులు, ఈశ్వరాచారి, శామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ వినుకొండ శ్యామల తదితరులు పాల్గొన్నారు.